


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

గురువారం 13 నవంబర్ 2025

పేజీలు - 08


సీఎం చంద్రబాబుకు..

# సాదర వీడ్కోలు!

**నేరుగా విశాఖ బయలుదేరిన సీఎం**



**కడప బ్యూరో - మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా పర్యటన అనంతరం తిరుగు ప్రయాణంలో కడప మీదుగా వెళ్లిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కడప జిల్లా టీడీపీ నేతలు, అధికారులు సాదర వీడ్కోలు పలికారు. బుధవారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజక వర్గం దానగుడిపల్లెలో పేదల గృహప్రవేశ కార్యక్రమము, ప్రజా వేదిక కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు.కార్యక్రమం ముగిసిన అనంతరం వైయస్సార్ కడప విమానాశ్రయం చేరుకున్నారు. సాయంత్రం.5.55 గం.లకు ప్రత్యేక విమానంలో ..మిగతా 2పేజీలో

## టిడిపిలో 100 కుటుంబాలు చేరిక

- పార్టీలో చేరిన కార్యకర్తలకు - స్వాగతం
- 66 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ
- విభాగాల వారిగా, గ్రామ, మండల స్థాయి పదవులకు ప్రమాణ స్వీకారం
- రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి




**కమలాపురం,మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అప్పారావుపల్లి గ్రామంలో పొలతల రవి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో 100 కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలో చేరారు, ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ..మిగతా 2పేజీలో

జాతీయ, అంతర్జాతీయ సంస్థలు

# కొప్పర్తికి క్యూ





- డిమాండ్‌ను దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొప్పర్తిలో అంతర్జాతీయ ప్రమాణాలతో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీ, ప్లగ్ అండ్ ప్లే, వాక్ టు వర్క్, పారిశ్రామిక సంస్థల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి.

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

విశాఖ - చెన్నై పారిశ్రామిక కారిడార్ లోని కొప్పర్తిపై జాతీయ, అంతర్జాతీయ సంస్థలు అసక్తి చూపుతున్నాయి. పారిశ్రామిక రంగాల్లో వస్తున్న సానుకూల వాతవరణాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ హబ్‌పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొంటోంది. భారత ప్రధాని నరేంద్రమోదీ కొప్పర్తి విస్తరణ అభివృద్ధి పనులకు గత నెలలో వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. రూ.2,130 కోట్లతో చేపడుతున్న ఈ పనులు జిల్లా పారిశ్రామికాభివృద్ధికి ఎంతో కీలకంగా మారాయి. ప్రపంచ ప్రఖ్యాత ఎలక్ట్రానిక్స్, ఐటీ ఉత్పత్తుల తయారీ సంస్థ టెక్నోడోమ్ సంస్థ మానిటర్ల తయారీ యూనిట్‌ను ప్రారంభించింది. తాజాగా రూ.381 కోట్లతో మరో ఆరు సంస్థలు తమ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నాయి. మరికొన్ని ఫార్మా కంపెనీలు ఒప్పంద దశలో ఉన్నాయి. ఇలా అంతర్జాతీయ సంస్థలు కొప్పర్తికి క్యూ కడుతుండటంతో పారిశ్రామిక వర్గాల్లో.. జిల్లాలోని నిరుద్యోగ యువతలో ఆనందం వ్యక్తం అవుతోంది.

- జాతీయ, అంతర్జాతీయ సంస్థల ఆసక్తి
- ఇప్పటికే కొలువుదీరిన ఐటీ ఉత్పత్తుల సంస్థ టెక్నోడోమ్
- టెక్సానా దుస్తుల మాన్యుఫాక్చరింగ్ యూనిట్
- తాజాగా రూ.381 కోట్ల పెట్టుబడులతో ముందుకొచ్చిన ఆరు సంస్థలు..

2 పేజీలో



(ఫైల్‌ఫోటో)

ప్రభుత్వం చేతకానితనంతో

# మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం

- వారం అప్పు అయితే 10 మెడికల్ కాలేజీలు పూర్తవుతాయి
- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వైకాపా ఆధ్వర్యంలో అడ్డుకుంటాం
- ఆది నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి




**పులివెందుల మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రతి మంగళవారం ఐదువేల కోట్ల రూపాయలు అప్పుగా తీసుకుంటుందని. ఒక వారం అప్పుతో రాష్ట్రంలోని పది మెడికల్ కాలేజ్‌లను పూర్తి చేయవచ్చని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం పులివెందులలో ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరానికి నిరసనగా వైకాపా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఆవరణంలో ..మిగతా 2పేజీలో

కూటమితోనే ...

# ఎర్రగుంట్ల అభివృద్ధి



- లబ్ధిదారులకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పట్టాల పంపిణీ
- జాతీయ రహదారి పనులకు భూ సేకరణ వేగవంతం
- బైపాస్ రోడ్డు తో మారనున్న ఎర్రగుంట రూపురేఖలు
- జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ భూపేష్ రెడ్డిలు

8లో

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల పట్టణ, మండల పరిధిలో కూటమి ప్రభుత్వం రాకతో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ప్రభుత్వ విప్ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పట్టణ పరిధిలోని దొండపాడు రస్తాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద లబ్ధిదారులకు ఇళ్లపట్టాలను పంపిణీ కార్యక్రమాన్ని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డితో కలిసి నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి కల సహకారం చేయాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు.

## సీఎం చంద్రబాబుకు..సాదర వీడ్కోలు!

(మొదటి పేజీ తరువాయి)



విశాఖపట్నంనకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు.. జిల్లా అధికారులు సీఎంను ఆహ్వానించి.. ఆ తరువాత సాదర వీడ్కోలు పలికారు. ఇందులో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదిత్య సింగ్, డీఆర్వో విశ్వేశ్వర్ నాయుడు, అదనపు ఎస్పీ రమణయ్య, కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, కడప ఆర్డీఓ జాన్ ఎర్విన్, టీడీపీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, హరిప్రసాద్, యువ నాయకులు భూపేష్ రెడ్డి, ఆర్. శ్రావణ్ రాజ్ రెడ్డి, జనసేన నాయకులు సుంకర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అయితే సీఎం రాక సందర్భంగా ఎయిర్ పోర్ట్ పరిసరాల్లో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## టిడిపిలో 100 కుటుంబాలు చేరిక

(మొదటి పేజీ తరువాయి)



ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి కార్యక్రమాలను నేరుగా నేతృత్వం వహించి, పార్టీలో చేరిన కుటుంబాలను కండువా వేసి సాధారణంగా ఆహ్వానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మమ్మల్ని నమ్ముకొని ఉన్న ప్రతి ఒక్కరికి వ్యక్తిగతంగా లేదా పార్టీ పరంగా సమస్యలు వచ్చినా దాన్ని తక్షణమే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఎప్పుడైనా కార్యకర్తలు అండగా ఉంటామని తెలిపారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని గుర్తించి ప్రజలు టిడిపిలో చేరుతున్నందుకు స్వాగతం పలికారు, జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉన్నారని గుర్తుచేశారు, బుధవారం సాయంత్రం కమలాపురంలోని టిడిపి కార్యాలయంలో మొదటగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి అనారోగ్యంతో బాధపడిన కార్యకర్తలకు 66 మందికి ఆరు లక్షల 26 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు, అనంతరం వివిధ విభాగాల తెలుగుదేశం పార్టీ సభ్యులు గ్రామ, మండల స్థాయి పదవులు అందుకుని ప్రమాణ స్వీకారం చేశారు, ఈ సందర్భంలో కార్యకర్తలే పార్టీ బలాన్ని రూపొందిస్తారని, రాబోవు లోకల్ బాడీ ఎన్నికల్లో గ్రామస్థాయిలో ప్రజల మమేకతతో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని ఉద్దేశించారు, ప్రతి కార్యకర్తకు గుర్తింపు, అవసరమైన సహాయం అందిస్తామని, గ్రామస్థాయిలో పార్టీ బలంగా ఉంటే రాష్ట్రంలో మొత్తం పార్టీ బలంగా ఉంటుందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలికుడు మనోహర్ నాయుడు, ఆరు మండలాల కన్వీనర్లు లేబాక నాగేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గంగిరెడ్డి, రాఘవరెడ్డి, కృష్ణారెడ్డి, ఖాదర్ బాషా, కంకర సుబ్బారెడ్డి, శివారెడ్డి, దివాకర్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి, మామిళ్ళ చెన్నారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, ఆకుల శ్రీనివాసులు, ఆకుల వెంకటసుబ్బయ్య, దాది రామయ్య, గోపాల్, ఎల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 14వ తేదీ నుండి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**చాపాడు మేజర్‌న్యూస్ :** 14వతేది నుండి 20వతేది వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చాపాడు శాఖ గ్రంథాలయ అధికారి జె.శివ శంకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈగ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు బాలల దినోత్సవం పుస్తక ప్రదర్శన, చిత్రలేఖనం. వ్యాసరచన. పద్య పఠనం పోటీలు నిర్వహించి పోటీలలో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు ఈ నెల 20 వ తేదిన బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. చాపాడు మండలము లోని ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను గ్రంథాలయంలో నమోదు చేసుకోవలెనని సూచించారు.

# కొప్పర్తికి క్యూ!

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక వాడను వేగంగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. కొప్పర్తికి కేంద్రం రూ.2,130 కోట్లను మంజూరు చేసింది. పనులు జరుగుతున్నాయి. కొప్పర్తిపై పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఓర్వకల్లు, పాములూరుతో కలిపి రూ.7,949 కోట్లతో ఏపీఐఐసీ ద్వారా కొప్పర్తి పారిశ్రామికవాడను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. దీనికోసం హడ్కో, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ల నుంచి రూ.7,500 కోట్ల రుణం తీసుకోవాలని నిర్ణయించింది. ప్రభుత్వ ప్రతిపాదనకు హడ్కో అంగీకరించి రూ.5వేల కోట్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్లు సమాచారం. ప్రధానంగా విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌కు అనుసంధానంగా ఉన్న కొప్పర్తి పారిశ్రామిక పార్కును సుమారు 5 వేల ఎకరాల్లో కేంద్ర భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తోంది. ఇందులో 3,157 ఎకరాల్లోని ఉత్తర బ్లాక్‌ను ఏపీఐఐసీ ద్వారా రూ.2,894.94 కోట్లతో అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కొంత భాగాన్ని జాతీయ పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి పథకం, గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీల అభివృద్ధి పథకం కింద కేంద్ర నిధులతో అభివృద్ధి చేస్తోంది. కేంద్ర నిధులతో ఒక్కో దాన్ని రూ. వెయ్యి కోట్లతో అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలిచింది. ఈ పనులకు ప్రధాని మోదీ గత నెలలో శంకుస్థాపన చేశారు. కొప్పర్తిపై అంతర్జాతీయ పారిశ్రామిక వర్గాల్లో అసక్తి పెరిగింది. రెండు నెలల క్రితమే ప్రపంచ ప్రఖ్యాత ఎలక్ట్రానిక్స్, ఐటీ ఉత్పత్తుల తయారీ సంస్థ టెక్నోడోమ్ సంస్థ రూ.121 కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు 300 మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది. ఏటా 10 లక్షల టీవీలు, 10 లక్షల ఎల్ఈడి మానిటర్లు తయారు చేయడమే కాకుండా.. భవిష్యత్తులో ఫ్రిజ్‌లు, ఏసీలు, ఇతర గృహోపకరణాలను ఉత్పత్తి చేసేందుకు రూ.55 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్ నార్త్ బ్లాక్ లో ప్రముఖ రెడీమేడ్ దుస్తుల తయారీ కంపెనీ టెక్సానా మాన్యుఫాక్చరింగ్ నూతన యూనిట్ ను ప్రారంభించింది. రూ.50 కోట్ల పెట్టుబడితో 2,100 మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది.

**తాజాగా ఆరు సంస్థలు.. రూ.381 కోట్ల పెట్టుబడి..**

కాగా కొప్పర్తి పారిశ్రామిక వాడలో తమ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు మరో సంస్థలు ముందుకొచ్చాయి. ఆల్‌డిక్సన్ టెక్నాలజీస్ లిమిటెడ్ రూ.80కోట్ల పెట్టుబడితో ఎలక్ట్రానిక్ డివైజ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తోంది. 1100 మందికి ఉపాధి కల్పించబోతోంది. అదేవిధంగా అదీప్ లైఫ్ సైన్సెస్ రూ.75 కోట్లతో బల్క్ డ్రగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసి 240 మందికి ఉపాధి కల్పించేందుకు ముందుకు వచ్చింది. మోమాస్ ఫార్మా లిమిటెడ్ రూ.30 కోట్లతో తమ యూనిట్‌ను ఏర్పాటు చేస్తోంది. ఇక ఫుట్‌వేర్ రంగానికి చెందిన అభినవ్ కార్తీక్ ఇండస్ట్రీస్ రూ.30 కోట్లతో తమ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. రూ.45 కోట్లతో ట్రియోవిజన్ కాంపోజిట్ టెక్నాలజీస్, రూ.121 కోట్లతో టెక్నోడోమ్ ఇండియా ఎల్ఈడి టీవీల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతున్నాయి. ఇలా జాతీయ, అంతర్జాతీయ సంస్థలు కొప్పర్తిపై ప్రత్యేక దృష్టి సారించి తమ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నాయి. ఈ డిమాండ్‌ను దృష్టిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొప్పర్తిలో అంతర్జాతీయ ప్రమాణాలతో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీ, ప్లగ్ అండ్ ప్లే, వాక్ టు వర్క్, పారిశ్రామిక సంస్థల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి.

# ప్రభుత్వం చేతకానితనంతో మెడికల్ కాలేజీలు ప్రవైటుపరం

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీ అవినాష్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి 13500 కోట్ల రూపాయలతో రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టి, అందుకు అనుగుణంగా ప్రభుత్వం 8500 కోట్ల రూపాయలను నిధులను చేసిందని, ఇందులో ఏడు కాలేజీలు పూర్తికాగా, పది కాలేజీలు సుమారు 60 శాతం మేర పనులు జరిగాయన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేట్ పరం చేస్తూ జీవో జారీ చేసింది అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం కావడం వల్ల మెడికల్ విద్యార్థులు ఎంతోమంది మంది తమ సీటు కోల్పోవడంతో పాటు, ప్రైవేటు యాజమాన్యం మెడికల్ సీట్లను అమ్ముకొని సొమ్ము వేసుకుంటారు అన్నారు. అంతేగాక ప్రభు త్వ ఆసుపత్రుల్లో ఇకనుండి వైద్యానికి డబ్బులు ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వానికి నిరసనగా వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరా న్ని తీవ్రంగా కొని ప్రజల పక్షాన నిలబడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం 18 నెలల పాలన లో రెండు లక్షల 25 లక్షల కోట్ల రూపాయలను అప్పు చేసిందని కానీ రాష్ట్రంలో ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదని ఎంపీ ఆరోపించారు. ముఖ్యంగా రైతులు పండించిన అరటి, శీని, టమో టా, ఉల్లిపాయలకు గిట్టుబాటు ధర లేక రైతులు పండించిన పంటలను రోడ్లపై పారేయడం చాలా బాధాకరమన్నారు. కూటమి ప్రభుత్వం రైతులను చిన్న సూపు చూస్తుందని ఆయన ఆరో పించారు. కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల కార్యక్రమాన్ని వైకాపా చేపట్టిం దని, ఇప్పటికే కడప



జిల్లాలో ఐదు లక్షల సంతకాల సేకరణ పూర్తయిందంటే ప్రభుత్వంపై ప్రజ లకు విశ్వాసం తగ్గిపోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని మా కార్యకర్తలు ఎంతో సహనంతో ఉన్నారని, ఆ సహనం కోల్పోతే నీవు మీ ఇంటిలోనే ఉండలేవని ఎంపీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు హ ల్ గంగాధర్ రెడ్డి ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎటు చూసినా చెత్త.. ఎన్నాళ్ళి వ్యథ

### నగరంలో గాడి తప్పిన పారిశుధ్య పనులు

### డంపర్ బిన్‌లు లేక రోడ్లపైనే పేరుకుపోతున్న వ్యర్థాలు

### గాడి తప్పిన అధికారుల పర్యవేక్షణ

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలో పారిశుధ్య లోపం తీవ్రస్థాయికి చేరింది. వీధులతోపాటు ప్రధాన రహదారుల పైన చెత్త, వ్యర్థాలు కుప్పలుగా పేరకపోతున్నాయి. సకాలంలో వాటిని తొలగించడం లేదు. చాలా కాలనీలలో ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదు. కొన్నిచోట్ల కార్మికులు ఇండ్ల నుంచి సేకరించిన చెత్తను తీసుకెళ్లి వీధుల్లో ఓ చోట పోగేస్తున్నారు. దానిని డంపింగ్ యార్డ్‌కు తరలించకుండా రోజుల తరబడి అక్కడే వదిలేస్తున్నారు. అన్న వాదనలు వినిపిస్తున్నాయి. గతంలో వీధుల్లో ఏర్పాటుచేసిన చెత్త కుండీలు ప్రస్తుతం కనిపించడం లేదు. దీంతో ఆయా ప్రాంతాలలో చెత్త వ్యర్థాలు రోజుల తరబడి పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తుంది. నగరంలోని కూడళ్లలో చెత్త కుండీలు కూడా కరువయ్యాయి. గతంలో పలుచోట్ల ఇనుప డంపర్ బిన్‌లు కూడా ప్రస్తుతం అవి కనిపించడం లేదు. దీంతో పారిశుధ్య కార్మికులు తాము సేకరించిన చెత్తను వీధుల్లో రోడ్ల పక్కన పోగేస్తున్నారు సిబ్బంది వెళ్ళని ప్రాంతాలలో స్థానికులు ఇళ్లలోని చెత్త, వ్యర్థాలను రోడ్ల పక్కన పడేస్తున్నారు. దీంతో లక్షలు వ్యయం చేస్తున్న పారిశుద్ధ్యం మెరుగుపడటం లేదని ప్రజలు వాపోతున్నారు. కడప నగరపాలక సంస్థలో 50 డివిజన్లు ఉన్నాయి. దాదాపు 500 మందికి పైగా పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారు. విరుతోపాటు మరి



కొంతమంది రోజువారి కూలి కింద పనిచేస్తున్నారు. నగరంలో ప్రతిరోజు 250 మెట్రిక్ టన్నుల చెత్త పోగ అవుతుంది. ఇళ్లల్లో పోగయ్యే తడి, పొడి చెత్తను వేరుగా సేకరించినందుకు గతంలో ప్లాస్టిక్ బుట్టలను ఇచ్చారు. వాటిని పూర్తిస్థాయిలో ప్రజలకు అధికారులు పంపిణీ చేయలేదు. సిబ్బంది కూడా తడి, పొడి చెత్తను వేరుగా సేకరించడం పై దృష్టి పెట్టడం లేదు. నగరంలో ఇంటింటి చెత్త సేకరణ సైతం సక్రమంగా జరగడం లేదని పలు కాలనీల ప్రజలు వాపోతున్నారు. పారిశుధ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరించాల్సిన ఉన్న క్షేత్రస్థాయిలో ఇది పగడ్బందీగా అమలు కావడం లేదు సంబంధిత అధికారులు పారిశద్ధ్య కార్మికుల పై పట్టు సాధించకపోతే నగరాన్ని చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ఎంత ప్రయత్నించినా సాధ్యం కాకపోవచ్చు అన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఎప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు చెత్త సేకరణ విషయంలో శివారు ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

# జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుడికి రాష్ట్ర స్థాయి జీవన సాఫల్య పురస్కారం



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** ప్రతి ఏటా నవంబర్ 11న జరుపుకునే మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఉర్దూ భాషా అభివృద్ధికి విశేష కృషి చేసిన వారికి అందించే ప్రతిష్టాత్మక జీవన సాఫల్య పురస్కారం ఈ ఏడాది చింతకొమ్మదిన్నె మండలం, మూలవంకలోని జిల్లా పరిషత్ హైస్కూల్(ఉర్దూ)లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మహమ్మద్ మునీమ్ అందుకున్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఘనమైన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ చేతుల మీదుగా ఈ అవార్డును ఆయనకు ప్రదానం చేశారు. ఈ అవార్డు రావడం పట్ల మండలంలోని ఉపాధ్యాయులు, అధికారులు మహమ్మద్ మునీమ్‌ను అభినందించారు. రాష్ట్రస్థాయి పురస్కారం మన జిల్లాకు, ముఖ్యంగా మన మండలంలోని ఉపాధ్యాయునికి రావడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఇంకా భవిష్యత్తులో మరిన్ని ఉన్నతస్థాయి అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

# 7వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మునిసిపల్ ఎగ్జిబిషన్‌కు సంబంధించి తెలుగుదేశం పార్టీ కి చెందిన గుత్తేదారుడు సుమారు 1 కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, తిరిగి ఆ డబ్బును మునిసిపల్ ఖజానాకు చెల్లించే వరకు వైసీపీ చేస్తున్న దీక్షల్లో భాగంగా బుధవారం మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ జైస్టాది శారదా, మహిళ కౌన్సిలర్లు గుర్రం లావణ్య, జయంతి, మాజీ కౌన్సిలర్లు పిట భద్రమ్మ, ఉట్టి వెంకటరమణ, నియోజకవర్గ అంగన్వాడి సెంటర్ల అధ్యక్షురాలు గజ్జల కళావతి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మద్దూరు దేవి, కొత్త చాట గురమ్మ ఆధ్వర్యంలో 7వ రోజు మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ దీక్షికు సంఘీభావంగా వై.యస్.ఆర్.సి.పి కి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరం

### మండల వ్యవసాయ అధికారి దేవి పద్మలత



**చాపాడు, మేజర్‌న్యూస్ :** పొలం పిలుస్తుంది కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఏవో దేవి పద్మలత అన్నారు. బద్రిపల్లి, నేర్రవాడ గ్రామాలలో బుధవారం మైదుకూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రిపల్లి, నెర్రవాడ గ్రామాలలోని రైతులతో కలిసి వరి పొలాలను పరిశీలించి సస్యరక్షణ పై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే వరిలో ఎర్రమచ్చలను గమనించడం జరిగిందని దీనికి ప్రోపికోణాజోల్ మందు ఎకరానికి 200 మిల్లీలీటర్లు పిచికారి చేయవలసినదిగా సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మట్టి పరీక్ష పత్రంలో తెలియపరిచే 12 ప్రమాణాల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఏఏ సుప్రియ, ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ న్యాచురల్ ఫార్మింగ్ సిబ్బంది కృష్ణమూర్తి,మహేష్ మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై బద్వేలులో భారీ ర్యాలీ

### ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధా. ఆధ్వర్యంలో వైయస్ఆర్ సీపీ నాయకుల కార్యకర్తలు రోడ్డెక్కి బహిరంగ నిరసన





**బద్వేల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో వైద్య విద్యను పేదలకు అందుబాటులోకి తీసుకురావాలనే మహత్తర లక్ష్యంతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఒకే కాలంలో ఏర్పాటు చేసి చరిత్ర సృష్టించిన నాటి ప్రజా నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలను తుంగలో తొక్కే ప్రయత్నం జరుగుతోందని బద్వేలు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల కలల కాలేజీలను ప్రైవేటు వ్యక్తుల బినామీలకు అప్పగించి పీపీపీ విధానంలో ధారాదత్తం చేయాలనే కోటలో ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి,బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఆరోపిస్తూ ప్రజా ఉద్యమ రూపంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బద్వేలు వైయస్ఆర్ సీపీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి నేతృత్వంలో విద్యార్థులు, యువత, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. బద్వేలు టౌన్ ఎన్జీవో కాలనీలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ఉత్సాహభరితమైన నిరసన ర్యాలీగా బయలుదేరి, "ప్రైవేటీకరణ రద్దు చేయాలి!", "ప్రజల ఆస్తిని దోచుకునే కుట్ర ఆపాలి!", "చంద్రబాబు వంచన అంగీకరించము!" అంటూ నినాదాలతో పట్టణాన్ని మారుమ్రోగించారు.ర్యాలీ అనంతరం ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్న నాయకులు, విద్యార్థులు, మహిళా సంఘాల ప్రతినిధులు కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా బహిరంగంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, వైయస్ఆర్ సీపీ ప్రతినిధులు ఆర్డీవో ఏవో గారికి వినతిపత్రం అందజేశారు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, వైద్య విద్య పేదలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి వైయస్ఆర్ సీపీ బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలు కూడా వైద్య విద్యను చదవాలనే దృక్పథంతో ఈ కళాశాలలను ఏర్పాటు చేశారు. ఈ నిర్ణయాలు ప్రజా ప్రయోజనాల కోసం తీసుకున్నవే. కానీ ఇప్పుడు చంద్రబాబు నాయుడు ఈ కళాశాలలను తమ వ్యాపార మిత్రులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ప్రజల భవిష్యత్తుపై దాడి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మాట్లాడుతూ ప్రజల కష్టార్జిత పన్నులతో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు రాష్ట్ర యువతకు ఆశాకిరణాలు. అవి ఇప్పుడు స్వప్రయోజనాల కోసం కొందరి చేతుల్లోకి వెళ్లిపోవడం రాష్ట్రానికి అపశకునం. చంద్రబాబు ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోకపోతే వైయస్ఆర్ సీపీ నేతృత్వంలో ప్రజా ఉద్యమం మరింత ఉధృతం చేస్తాం. ప్రతి జిల్లా, ప్రతి పట్టణం, ప్రతి విద్యార్థి ఈ ఉద్యమంలో భాగమవుతారని గట్టిగా హెచ్చరించారు. ప్రజల ఆస్తిని కాపాడటానికి, పేదల పిల్లలకు వైద్య విద్య అవకాశాన్ని కాపాడటానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ ఉద్యమం ఇప్పుడు మహా ప్రజా ఉద్యమంగా రూపాంతరం చెందుతోంది. "ప్రైవేటీకరణ రద్దు అయ్యే వరకు పోరాటం ఆగదుఅని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ మండల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి అనుబంధ విభాగాల నాయకులు, రాష్ట్ర మాజీ డైరెక్టర్లు, రాష్ట్ర మాజీ చైర్మన్‌లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఎంపీపీలు, జెడ్పిటిసి సభ్యులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనారు.

# పేదలపై పగబట్టి.. ప్రజావైద్యంపై కక్ష్యకట్టిన కూటమి ప్రభుత్వం

### వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పేదలపై పగబట్టిన కూటమి ప్రభుత్వం ప్రజా వైద్యంపై కక్ష్యకట్టిమదని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. బుధవారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన ఆధ్వర్యంలో మైదుకూరు రోడ్డు అన్వర్ థియేటర్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద నుంచి టిబి రోడ్డు లోని తహసీల్దార్ ఆఫీసు వరకు వైఎస్ఆర్సీపీ నియోజవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీ సాగింది. అనంతరం తహసీల్దార్ ఆఫీసు లో ఆర్ఐ కి మెడికల్ కాలేజ్‌లు ప్రవేటీకరణ ఆపాలని వినతి పత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ వైద్య విద్యనభ్యసించి, స్టెతస్కోప్ పట్టి ప్రజలకు వైద్య సేవలు అందించాల నుకుంటున్న పేద విద్యార్థుల స్వప్నాన్ని చిదిమివేసేందుకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని చూస్తోందన్నారు. ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాల మాజీ సీఎం వైఎస్ జగన్ నాయకత్వంలో రాష్ట్ర వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని, ప్రతి జిల్లాలోనూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి నాంది పలికారని, వాటిలో 7 కళాశాలలు పూర్తిగా సిద్ధమై, 5లో ఇప్పటికే అడ్మిషన్లు ప్రారంభ మయ్యాయని, మిగిలినవి వేగంగా నిర్మాణ దశల్లో ఉన్నాయని వివరించారు. జగన్ హయాంలోనే 2550 కొత్త మెడికల్ సీట్లు సృష్టించి పేద-మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. ప్రతి జిల్లాకు వైద్య కళాశాల ప్రతి పేద కుటుంబానికి వైద్య భరోసా అన్న నినాదం ఆచరణలోకి తెచ్చిన ప్రభుత్వం జగనన్నదే అన్నారు. చంద్రబాబు ప్రభుత్వ పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్) పేరుతో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ చేతుల్లోకి అందించాలన్న కూటమి ప్రభుత్వ ప్రయత్నాలు తీవ్ర వ్యతిరేకతకు గురవుతు న్నాయన్నారు. దేశంలో ఎక్కడా మెడికల్ విద్యపై పీపీపీ మోడల్ లేదని, ఇది ఆంధ్రప్రదేశ్ పేదలపై నిర్వహిస్తున్న దాడి అని మండి పడ్డారు. చంద్రబాబు హయాంలో ఒక్క మెడికల్ కళాశాలకూ నాంది పలకకపోగా, ఒక్క మెడికల్ సీటు కూడా పెంచలేదని గుర్తు చేశారు. ఇప్పుడు నిధుల కొరత" అంటూ ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటీకరించ డం పేదల కలలపై నీళ్ళు చల్లడమే అని ఘాటుగా విరుచుకుపడ్డారు. వైద్య విద్యను మల్టీనేషనల్ కంపెనీలకు అప్పగించడం ప్రజా సేవను లాభాల వ్యాపారంగా మార్చే ప్రమాదకర చర్య అని హెచ్చరించారు. ప్రభుత్వ వైద్య విద్యను కాపాడటం – పేదల పక్షాన నిలబడటం – ఇదే ప్రజల పోరాటం!" అని స్పష్టం చేశారు. ప్రభుత్వ వైద్య విద్యను చిదిమివేయాలన్న కుట్రను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు మరింత ఉధృతం చేయనున్నట్టు వివరించారు. ప్రజావైద్యమే ప్రజల ప్రాణాధారం దాన్ని కాపాడటం ప్రజాస్వామ్య బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్ద చెరువు అలుగును పరిశీలించిన ఆర్డిఓ చంద్రమోహన్



బద్వేల్ మేజర్‌న్యూస్: బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని లక్ష్మీ పాలెం సమీపంలో ఉన్న పెద్ద చెరువు అలుగును బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ బుధవారం పరిశీలించారు. ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా బద్వేల్ పెద్ద చెరువు నిండుకుండలా మారి అలుగు పారుతూ ఉండడంతో తన సిబ్బందితో కలిసి అలుగు పారే ప్రదేశాన్ని పరిశీలించారు. వర్షాభావం లేక కరువుతో అల్లాడిన బద్వేల్ పెద్ద చెరువు కింద ఉన్న రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆయన తెలిపారు. గత నాలుగు సంవత్సరాల కిందట అలుగు పారిందని రైతులు తెలిపారని అన్నారు. పెద్ద చెరువులోని నీటిని వృధాగా వెళ్లకుండా రైతులు వాడుకోవాలని ఆయన సూచించారు. అలుగు ప్రవహించే ప్రదేశంలో పట్టణ ప్రజలు పాల్గొని ఉల్లాసంగా తమ తమ పిల్లలతో తల్లితండ్రులు ఆహ్లాదకరంగా ఆటపాటలతో ఆనందంగా గడుపుతున్నారన్నారు. అదేవిధంగా మహిళలు గంగమ్మ తల్లి కి సాంప్రదాయ బద్ధంగాప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారన్నారు.అలుగు భార్య ప్రదేశంలో తల్లిదండ్రులు తమ చిన్నారులను ఒంటరిగా విడిచిపెట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు..


# శ్రీ చెన్నకేశవ స్వామి నూతన గదుల వేలంలో పాల్గొనండి

### కార్యనిర్వహణాధికారి మారుతీ ప్రసాద్ సూచన

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామంలో వెలసి యున్న శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ నూతన గృహ సముదాయాల వేలం పాటను శుక్రవారం సాయంత్రం మూడు గంటలకు జరుప బోతున్నామని పాటలో పాల్గొన వలసిందిగా ఆలయ కార్య నిర్వహణ అధికారి మారుతి ప్రసాద్ విజ్ఞప్తి చేస్తూ, మొత్తం 7గదులు ఉన్నాయని వేలానికి సంబంధించిన షరతులు క్రింది విధంగా చెప్పారు...1. వేలంలో పాల్గొన దలచిన వారు పదివేల రూపాయల డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని 2. హిందూ మతస్తులు కాని వారు వేలంలో పాల్గొన రాదని హిందువులు మాత్రమే పాల్గొన వలెనని 3. బహిరంగ వేలము ముగిసిన వెంటనే హెచ్చు పాట దారుడు మూడు నెలల బాడుగ ను సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించ వలెనని 4ఏ కారణము చేతనైనా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ వారు వేలం ను రద్దు పరచిన యెడల హెచ్చు పాట దారుడు కట్టిన మొత్తమునకు వడ్డీ ఇవ్వకుండా సదరు పైకము వాపసు చేయబడునని 5.ఏ కారణము తెలుపకనే బహిరంగ వేలం వాయిదా వేటకు గాని రద్దు పరచుటకు గాని దేవాదాయ శాఖ అధికారులకు మరియు కార్యనిర్వహణ అధికారికి అధికారము కలదని 6. దేవస్థానము నకు ఎలాంటి బకాయిలు ఉన్నవారు కానీ ఇతర లావాదేవీలు ఉన్నవారు కానీ పాటలో పాల్గొన రాదు. 7.వేలంలో పాల్గొనువారు ముందుగా గదులను చూసుకొని వేలంలో పాల్గొనాలని 8. గదులు ప్రస్తుతం ఉన్న కండిషన్లో హెచ్చుపాట దారునికి స్వాధీన పరిచదమని, షరతులుపాట సమయంలో తెలుపుతామని చెప్పారు.

# వల్లెపు సుబ్బరాయుడు నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు





**పులివెందులమేజర్‌న్యూస్ :** పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన వల్లెపు సుబ్బరాయుడు (80 సంవత్సరాలు) మరణించడంతో కుమారులు సుబ్బరాయుడు, కోడలు రామాంజనమ్మ, మనవళ్లు గంగాధర్, గోవర్ధన్, శ్రీనివాసులు, మనవరాళ్లు రమాదేవి, లక్ష్మీదేవి లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ అరవింద్ తో కలిసి మృతుని నివాసం నందు పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి ఎల్ వి ప్రసాద్ నేత్రాలయానికి పంపినట్టు రాజు తెలిపారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు వయసు పరిమితం లేకుండా ఎవరు మరణించిన నేత్రదానం పై అవగాహనా కలిగి ఉండి 9966509364కి సంప్రదిస్తే మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా ఇద్దరు అంధుల కు చూపు ఇచ్చే నేత్రదానం అనే బృహత్కార్యానికి ప్రతి కుటుంబం అంగీకారం తెలిపి మరణించిన జీవించే లా చేసే నేత్రదానంతో అంధత్వం తో బాధపడుతున్న అంధుల కు చూపు ఇచ్చి ఈ అందాల ప్రపంచాన్ని చూపించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం అభినందనలు తెలిపారు.

# చింతకొమ్మదిన్నెలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండల శాఖా గ్రంథాలయంలో నవంబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా 14వ తేదీ బాలల దినోత్సవం సందర్భంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి వారోత్సవాలను ఘనంగా ప్రారంభించనున్నారు. వారోత్సవాలసందర్భంగా ప్రతిరోజు వివిధ కార్యక్రమాలు నిర్వహించబడతాయని గ్రంథాలయాధికారి ఇబ్రహీం తెలిపారు. 15వ తేదీ పుస్తక ప్రదర్శన, 16వ తేదీ విద్యార్థుల ప్రసంగాలు, 17వ తేదీ 6, 7వ తరగతి విద్యార్థుల కోసం చిత్రలేఖన పోటీలు, 18వ తేదీ 8, 9, 10వ తరగతుల విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు నిర్వహించబడనున్నాయి. 19వ తేదీన మహిళా దినోత్సవం ప్రత్యేకంగా నిర్వహించబడుతుందని, 20వ తేదీ వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరగనుందని ఆయన పేర్కొన్నారు. చింతకొమ్మదిన్నె మండలంలోని విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఈ గ్రంథాలయ వారోత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రంథాలయాధికారి ఇబ్రహీం పిలుపునిచ్చారు.

# పులివెందులలో టీడీపీ కమిటీల ప్రమాణ స్వీకారం


### పార్టీ పటిష్టతకు దిశానిర్దేశం చేసిన బీటెక్ రవి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే లక్ష్యంతో, పులివెందుల నియోజకవర్గంలోని మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్‌కమిటీల నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి హాజరై, కమిటీల సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కొత్తగా ఎన్నికైన మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, యూనిట్, గ్రామ, మరియు బూత్ కమిటీల సభ్యులు తమతమ బాధ్యతలను స్వీకరించారు. పార్టీ సిద్ధాంతాలకు, ప్రజలకు విశ్వసనీయంగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంలో ఈ కమిటీలే ముఖ్య పాత్ర పోషించాలని ఉద్ఘాటించారు. "ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి. మన ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి చేరవేయాలి," అని పిలుపునిచ్చారు. పులివెందుల రాజకీయ చరిత్రలో బూత్ స్థాయి వరకు ఇంత పటిష్టంగా కమిటీలు ఏర్పాటు చేయడం ఇదే ప్రథమమని నాయకులు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలోనూ, ప్రతి పోలింగ్ బూత్‌లోనూ పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉండాలని రవి గారు దిశానిర్దేశం చేశారు. స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం పోరాడాలని, ప్రజలకు అండగా నిలవాలని నూతన కమిటీలకు సూచించారు.




కూటమి ప్రభుత్వం చేసే మంచి పనుల గురించి వైకాపా చేసే దుష్ప్రచారాలను ఎండగట్టాలని, నియోజకవర్గ ప్రజలకు టీడీపీ మాత్రమే సరైన ప్రత్యామ్నాయం అని నిరూపించాలని చెప్పారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. నూతన కమిటీల ఏర్పాటుతో పులివెందులలో తెలుగుదేశం పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చిందని కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల సహకారం మరువలేనిది



**తొండూరు,మేజర్‌న్యూస్ :** పూర్వవిద్యార్థుల సహకారం మరువలేనిది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి పట్ల పూర్వ విద్యార్థులు చిత్తశుద్ధితో ముందుకు వచ్చారు. ఇటీవల 1994-1995 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం లో ప్రోగు చేసిన రూ.50,000 చెక్కును, 2003-2004 బ్యాచ్ విద్యార్థులు రూ.25,000 చెక్కును ఈ రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా 1994-1995 బ్యాచ్‌కు చెందిన సుదర్శన్ రెడ్డి ప్రస్తుతం సర్కిల్ ఇన్స్పెక్టర్ (సిఐ) గా పని చేస్తున్నారు. ఈయనను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానం చేశారు. పాఠశాల గర్వకారణమైన సుదర్శన్‌రెడ్డి తన కృషి, నిబద్ధతతో విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ "ఈ పాఠశాలే నాకు బలమైన పునాది వేసింది. నా ఎదుగుదలకు గురువుల మార్గదర్శకతే కారణం" అని భావోద్వేగంగా తెలిపారు. పూర్వవిద్యార్థుల సహకారంతో పాఠశాల అభివృద్ధి పట్ల అందరిలో సానుకూల వాతావరణం నెలకొన్నది. పాఠశాల అభివృద్ధి కోసం తోడ్పాటు అందించిన పూర్వ విద్యార్థులకు, స్ఫూర్తిగా నిలిచిన సుదర్శన్ రెడ్డికి ఉపాధ్యాయ వర్గం హృదయపూర్వక అభినందనలు తెలిపింది.

# శ్రీచరణికి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర జోనల్ మేనేజర్ సన్మానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** భారత మహిళల ప్రపంచ కప్ విజేత, స్థానిక క్రీడాకారిణి నల్లపురెడ్డి శ్రీచరణిని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర శాలువాతో సన్మానించింది. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర జోనల్ మేనేజర్ వైద్యనాథ్ బుధవారం కడప జిల్లాలోని ఆమె నివాసంలో కలుసుకుని, జాతీయ జట్టుకు ఆమె అందించిన చారిత్రక కృషికి ప్రశంసలు, తెలిపారు. చారిత్రాత్మక భారత విజయానికి స్పిన్నర్ చేసిన కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రోహిత్ రిషి సైతం వీడియో కాల్ ద్వారా పాల్గొని, శ్రీ చరణిని అభినందించారు.మహిళల 50 ఓవర్ల ప్రపంచ కప్‌ను భారతదేశం తొలిసారిగా గెలవడంలో కీలక పాత్ర పోషించిన 21 ఏళ్ల ఈ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌కు వైద్యనాథ్ జ్ఞాపికను బహూకరించారు."శ్రీ చరణి సాధించిన విజయానికి మేము ఎంతో గర్విస్తున్నాము. ఆమె అంకితభావం, కష్టానికి ప్రతిఫలంగా దేశానికే కాక, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు అపారమైన కీర్తిని తెచ్చిపెట్టింది," అని వారు పేర్కొన్నారు.

# ఎస్టీయు జిల్లా కార్యవర్గ సభ్యుల ఎన్నికపై హర్షం






**కలసపాడు మేజర్‌న్యూస్ :** ఇటీవల జరిగిన రాష్ట్రోపాధ్యాయసంఘం 79వ జిల్లా కౌన్సిల్ సమావేశాలలో మండలానికి చెందిన ఉపాధ్యాయులు ఎం.శేఖర్ బాబు,ఎన్.శివారెడ్డి,కె.వి.సత్యనారాయణ,కస్తూరి శ్రీనివాసులు జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక కావడంపై మండలశాఖ అధ్యక్ష, ప్రధాన,ఆర్థిక కార్యదర్శులు ఎస్.వి.సత్యనారాయణ, ఎం.బాలరాజునాయక్, పి.గురుప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. కలసపాడులో వారు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేస్తున్న ఎస్టియు జిల్లా కార్యవర్గంలో ఎం.శేఖర్ బాబు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా, ఎన్.శివారెడ్డి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, కె.వి.సత్యనారాయణ జిల్లా ఆర్థిక కమిటీ సభ్యుడుగా, కస్తూరి శ్రీనివాసులు పోరుమామిళ్ల రీజనల్ ఆఫీసు ఇన్చార్జిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు.వీరితోపాటు జిల్లా కమిటీ సభ్యులుగా బి.ఎన్.వి.ప్రసాద్, మూల రామకృష్ణారెడ్డి, జి.రమణారెడ్డి ఎన్నిక కావడం జరిగిందని తెలిపారు. ఎన్నికైన నూతన బాధ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను నిర్వర్తించడానికి తమ శాయశక్తుల పనిచేసి మండలంలో ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలియజేశారు.

# క్షయ బాధితులకు పోషకాహారం పంపిణీ



**తొండూరు మేజర్‌న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండూరులో డాక్టర్ అరిఫుల్లా సమక్షంలో క్షయవ్యాధి గ్రస్తులకు బుధవారం పోషకాహార పంపిణీలో బాగంగా వేరుశనగపప్పు,కందిపప్పు,గోధుమపిండి,బెల్లం, రాగిపిండి, తదితర దినుసులు హెల్త్ సూపర్వైజర్ శశికళ ఉచితంగా అందచేశారు. డాక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి మందులు బాగా పనిచేయాలంటే మంచి ఆహారం అవసరమని ,క్రమం తప్పకుండా వాడుట వలన,పోషకాహారం తీసుకోవడంతో పాటు బీడీ, సిగరెట్లు, మద్యపానంలాంటి దుర్లవాట్లకు దూరంగా ఉంటే త్వరగా నయం చేయవచ్చునని తెలిపారు. కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య, టి. బి సూపర్వైజర్ నాగుల నాయక్,హెల్త్ సూపర్వైజర్ శశికళ పాల్గొన్నారు.

## బాలోత్సవాన్ని విజయవంతం చేయండి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఈ నెల 29, 30 తేదీలలో కడప పట్టణంలోని మరియాపురం నందలి సెయింట్ జోసెఫ్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగే కడప బాలోత్సవం -3 జయప్రదం చేయాలని పులివెందుల పట్టణంలోని గపూర్ డ్రైవింగ్ స్కూల్ నందు కడప బాలాజీ కమిటీ బాలోత్సవం కమిటీ గౌరవాధ్యక్షులు నాగమణి రెడ్డి, అధ్యక్షుడు గోపాల్, కార్యదర్శి రాజశేఖర్ రాహుల్ బుధవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.. అనంతరం వారు మాట్లాడుతూ కడపలో జరిగే బాలోత్సవానికి పులివెందుల ప్రాంతం నుంచి పాఠశాలల విద్యార్థులు పాల్గొనేటట్లుగా స్కూల్ యాజమాన్యాలు,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలనీ, తద్వారా పిల్లలలో దాగివున్న సృజాత్మక అభినివేశాలను వెలికితీసే సాంస్కృతిక,విద్యాపరమైన అంశాల పోటీలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించి భవిష్యత్తు పౌరులుగా రూపొందుతారని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక నాయకులు గపూర్,కడప జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు శివరాం,వేదిక్ మ్యాథమెటిక్స్ బాలశివ పాల్గొన్నారు..

## 14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

### గ్రంథాలయ అధికారిణి వనజ కుమారి

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వేంపల్లెశాఖ గ్రంథాలయ అధికారిణి వనజకుమారి అన్నారు. 14న బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన,16న గ్రంథాలయ పితామహులకు నివాళి, 17న వ్యాసరచన పోటీలు, 18న చిత్రలేఖన, 19న మహిళా దినోత్సవం, 20న వారోత్సవ ముగింపు వేడుకలతో పాటు గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

## ఎంబీబీఎస్ ఫలితాల్లో మొదటి స్థానం సాధించిన నిత్య సురగారికు సన్మానం



కడప రిమ్స్ మేజర్‌న్యూస్ : ప్రభుత్వ వైద్య కళాశాల, కడపలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలు ఇటీవల వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో అనంతపురం టౌనుకు చెందిన శ్రీ నిత్య సురగారి విశిష్ట ప్రతిభ కనబరచి, 900 మార్కులకు గాను 749 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి యూనివర్సిటీ స్థాయిలో మొదటి స్థానం సాధించారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.జమున విద్యార్థినీ నిత్యను ఆశీర్వదించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మి సుశీల, డాక్టర్ నాగశ్రీలత, డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు. అనాటమీ ప్రధాన ఆచార్యులు డాక్టర్ మారుతిరామ్, బయోకెమిస్ట్రీ ప్రధానాచార్యులు డాక్టర్ లక్ష్మీనరసమ్మ, ఫిజియాలజీ ప్రధానాచార్యులు డాక్టర్ మురళీధర్ కూడా హాజరై విద్యార్థినీ నిత్య సురగారిని, ఆమె తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జమున మాట్లాడుతూ, "నిత్య సురగారి కృషి, పట్టుదల అన్ని విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుంది" అని ప్రశంసించారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయండి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి సూచించారు. బుధవారం పోరుమామిళ్ల మండల కమిటీ అధ్యక్షుడు డా.అన్వర్, తులసిరెడ్డిని కలిశారు. అనంతరం శాలువతో సత్కరించారు. పార్టీ పటిష్టత, విస్తరణ, అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ వైకాపా, టీడీపీ కూటమి పార్టీలు రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశాయని మండిపడ్డారు. కేవలం 17 నెలల్లో రూ.2.27 లక్షల కోట్లు అప్పు చేసిందని టీడీపీ కూటమిపై ధ్వజమెత్తారు. ఈ విషయంలో చంద్రబాబు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని తులసిరెడ్డి సూచించారు.

## నిధులు విడుదల చేయాలని విద్యుత్ శాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వెలగపూడి రాష్ట్ర సచివాలయం నందు బుధవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ని కలిసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రొద్దుటూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, కావలసిన నిధులు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు మెట్టుపల్లి రామచంద్రారెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఉన్నారు.

## ఈ-బయోటోరియంను ప్రారంభించిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండలంలోని వెల్లటూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ కొత్త గిరియపల్లి మాజీ సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి ప్రారంభించిన""ఆరోగ్య ప్రదాయని ఈ బయో టోరియం""ఏజెన్సీని కమలాపురం శాసనసభ్యులు పి కృష్ణ చైతన్య రెడ్డి హాజరై ప్రారంభించడం విశేషం. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిసర ప్రాంత గ్రామ ప్రజలందరికీ వారి ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడే ఈ-బయోటోరియం ప్రారంభించడం సంతోషించదగ్గ విషయమని ప్రస్తుత పరిస్థితులలో ప్రతి కుటుంబంలో ఒకరు ఆరోగ్యరీత్యా బాధపడుతూ ఉండటం మనం చూస్తున్నామని, ఎటువంటి మందులు తీసుకో కుండా దీని ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఎస్‌పిజిఆర్, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా గ్రంథాలయ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

### డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న అన్ని రకాల గ్రంధాలయ పోస్టులను వెంటనే భర్తీ చేసి రెండు లక్షలమంది నిరుద్యోగులకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని డీవైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని హెచ్చరించారు. బుధవారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ముఖ్య నాయకుల తో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ ఖాళీగా ఉన్న లైబ్రరీయన్ పోస్టులు తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో డిజిటల్ లైబ్రరీలను అందుబాటులోకి తీసుకోరావాలని కోరారు. గ్రంథాలయలకు సోంత భవనలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వివిధ యూనివర్సిటీ పరిధిలో CLISC, BLISC, MLISC NET /SET, PHD కోర్సులు పూర్తి చేసిన నిరుద్యోగుల సంఖ్య రెండు లక్షలకు చేరుకుంది, వారికి నోటిఫికేషన్ ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న లైబ్రరీ సెస్ ను జమ చేయాలని, పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్లో ప్రజల నుంచి వసూలు చేసే పన్నులో నేరుగా గ్రంధాలయ సంస్థల ఖాతలోకి వచ్చే విధంగా సాఫ్ట్ వేర్ ను తయారు చేయాలని కోరారు. గతంలో మాదిరిగా హై స్కూల్లో లైబ్రరీలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. గతంలో ఏపీపీఎస్సీ దగ్గర నిలిచిపోయిన జూనియర్, డిగ్రీ కళాశాల లైబ్రరీయన్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మూత పడిన లైబ్రరీలను పునరుద్ధరించి, పెరిగిన జనాభాకు అనుగుణంగా కొత్త లైబ్రరీలను ఏర్పాటు చేయాలని కోరారు. మూడు దశాబ్దాల కాలంగా రెగ్యులర్ నోటిఫికేషన్ లేనందున వయోపరిమితి 47కు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రంధాలయల్లో అన్ని రకాల పోస్టులను గ్రంధాలయ విద్య అభ్యసించిన వారితోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పాఠకులకు అనుకూలంగా ఉండే విధంగా గ్రంథాలయాల పనివేళలు మార్పు చేయాలని కోరారు. ఉద్యోగుల జీతాలు 010 పద్దు ద్వారా ఇవ్వాలి కోరారు. గురుకుల పాఠశాల,



పాలిటెక్నిక్, మెడికల్ కాలేజీల్లో లైబ్రరీ లో ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో గ్రంధాలయాల అభివృద్ధి కోసం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి లైబ్రరీయన్ పోస్టులు భర్తీ చేసేందుకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. గ్రంధాలయాలకు బడ్జెట్లో నిధులు కేటాయించి ఖర్చు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్, రూరల్ కార్యదర్శి కార్యదర్శి ముడమాల ఓబుల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు యువరాజ్, సహాయ కార్యదర్శి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్య నేరం

### ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలి

### భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో మండల అధికారులు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఆడపిల్లలను బాగా చదివించి ఉన్నత చదువులు చదివించి మగవారితో సమానంగా ఉద్యోగాలు చేయించాలని మండల అధికారులు పేర్కొన్నారు. బుధవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు చాపాడు ఐసిడిఎస్ సిడిపిఓ ముంతాజ్ బేగం ఆధ్వర్యంలో దువ్వూరు మండలం ఏకోపల్లె గ్రామం ఎంపీపీ స్కూల్ నందు బేటి బచావో బేటి పడావో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ముంతాజ్ బేగం మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్వహించరాదని, చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాల నివారణ ,బాలల రక్షణ పై చైతన్య సభ నిర్వహించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్ , మహిళా పోలీసులకు గ్రామములో ఎవరికి తెలిసినా సమాచారం ఇవ్వాలన్నారు. అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి అయ్యాకనే వివాహాలు జరపాలన్నారు. బాల్య వివాహం జరిపిన, ప్రోత్సహించిన పెద్దలకు రెండేళ్ల జైలు శిక్షతోపాటు లక్ష రూపాయలు జరిమానా విధిస్తారు అని తెలియజేశారు. తహసీల్దార్ సంజీవరెడ్డి మాట్లాడుతూ బాలికల నిష్పత్తిని పెంచాలని బాలిక విద్యను ప్రోత్సహించాలని లింగ వివక్ష చేయకూడదని తెలియజేశారు ,పిల్లలపై హింస లైంగిక దాడి చేసిన వారు తెలిసినవారు సమాచారం ఇవ్వకపోతే అది కూడా నేరంగా పరిగణిస్తారని తెలియజేశారు. దువ్వూరు ఎస్ఐ వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఆడపిల్లల రక్షణ కోసం ఎన్నో రకాలైన చట్టాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకుంటూ తమ ఆశయాలను సాధించుకోవాలని



తెలియజేసినారు. హెల్త్ సూపర్వైజర్ మాట్లాడుతూ చిన్న వయసులో బాల్య వివాహాలు జరిగిన వారు త్వరగా గర్భం దాల్చిన తల్లిబిడ్డకు చాలా ప్రమాదకరంగా ఉంటుందని, ఆరోగ్య సమస్యల గురించి తెలియజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ ఆడపిల్లను రక్షించి ఆడపిల్లను చదివించిన ఆ ఇల్లు ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దవచ్చునని తెలియజేశారు, ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షించండి ఆడపిల్లను చదివించండి తల్లిదండ్రులు పెద్దలు అందరూ కూడా పిల్లల కొరకు ఉన్నటువంటి చట్టాలను తెలుసుకోవలసిన అవసరం ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ వరలక్ష్మి ,సౌజన్య ,కళావతి, సర్పంచులు ,మహిళా పోలీసులు, ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు ,అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆపే వరకు పోరాడతాం

## వైకాపా కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: టిడిపి కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ నుంచి ఆపేంతవరకు పోరాడుతామని వేంపల్లె మండలం వైకాపా కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి అన్నారు. అధినేత వైఎస్ జగన్ ఆదేశాల మేరకు బుధవారం పులివెందులలో ప్రైవేటీకరణకు నిరసనగా ప్రజా ఉద్యమ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో 17 నూతన వైద్య కళాశాలల ఏర్పాటుకు మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేశారన్నారు. వీటిలో ఏడింటిని పూర్తి చేసి, ఐదింట్లో తరగతులు కూడా ప్రారంభించారన్నారు. మిగిలిన కళాశాలలను నిర్మాణ దశల్లో ఉంచారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేసేందుకు కుట్ర పన్నిందని, దీనికి అనుకూలంగా పిపిపి విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. వీటికి వ్యతిరేకంగా వైకాపా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించిందని, అధిష్టానం ఆదేశాల మేరకు ప్రజా ఉద్యమ ర్యాలీ చేపట్టి, సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా గత వైకాపా ప్రభుత్వం వైద్యం, ఆరోగ్యం, విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించిందన్నారు. కూటమి ప్రభుత్వం అందుకు విరుద్ధంగా కార్యచరణ రూపొందిస్తూ వీటి పట్ల అశ్రద్ధ చూపిస్తోందన్నారు. వీటిని వైకాపా తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని విరమించు కోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు మునీర్, కావలి క్రిష్ణతేజ, పోతిరెడ్డి శ్రావణ్, బికారి పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలి

## ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత



వేంపల్లె మేజర్‌న్యూస్: అన్ని రంగాల్లో మహిళలు ముందున్నారని, బాలికలు తాము ఎంచుకున్న రంగాల్లో అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత అన్నారు. బుధవారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవ ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత నెలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లోని విజేతలకు సిడిపిఓ వి.సునీత చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాలికలు విద్యతో రానించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే చూట్టు ఉన్న పరిసరాలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి స్థితిలో కూడా విద్యను మధ్యలో ఆపకూడదని, తల్లిదండ్రులు 18 ఏళ్లు నిండని పిల్లలకు పెళ్లి చేస్తామన్న ఆలోచనకి వస్తే 1098 చెల్డ్ హెల్ప్ లైన్ కి కాల్ చేయవచ్చున్నారు. ఎటువంటి సమస్యనైనా 1098 కి తెలియపరిస్తే వెంటనే అధికారులు చర్యలు తీసుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి హెచ్ఎం చెరుకూరు శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు డా.స్వర్ణలత, సుభాషిణి, హసీన, శ్రావణి, భారతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సర్పంచ్, ఉప సర్పంచ్ పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ



దువ్వూరు,మేజర్‌న్యూస్ : దువ్వూరు మండలం లోని గ్రామ సర్పంచులకు, ఉప సర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శులకు నేడు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి తెలిపారు.బుధవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ సభా భవనము నందు గురువారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. మండల పరిధిలోని గ్రామ సర్పంచులు, ఉప సర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శులు తప్పకుండా హాజరు కావలసినదిగా ఆయన తెలిపారు. మండల సచివాలయాల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని సర్పంచులకు, సంబంధిత సచివాలయ సిబ్బందికి తెలియపరచి శిక్షణ కార్యక్రమానికి తప్పక హాజరగుటకు చర్యలు తీసుకోవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమానికి హాజరగు సిబ్బంది తమ యొక్క ఆధార్ కార్డు నకలను తప్పకుండా వెంట తీసుకుని రావలసినదిగా ఎంపీడీవో సూచించారు.

# రాయచోటిలో సీఎం చంద్రబాబు పర్యటన ముగింపు

## కడప విమానాశ్రయంలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి వీడ్కోలు



కమలాపురం మేజర్‌న్యూస్ : సీఎం చంద్రబాబునాయుడు బుధవారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం దానగుడిపల్లెలో పేదల గృహప్రవేశం, ప్రజావేదిక కార్యక్రమాలలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం కడప విమానాశ్రయం నుండి సాయంత్రం విశాఖపట్నంకు ప్రత్యేక విమానంలో బయలుదేరిన సందర్భంగా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి చంద్రబాబుకు వీడ్కోలు పలికారు.

# పుట్టగొడుగుల పెంపకంలో విద్యార్థినులు సక్సెస్

## ఎస్‌కేఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో మిల్కీ మష్రూమ్ హార్వెస్ట్



కడప మేజర్‌న్యూస్ : ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని బోటనీ విభాగం ఆధ్వర్యంలో పుట్టగొడుగుల పెంపకం సర్టిఫికేట్ కోర్సు కొనసాగుతోంది, ఈ కోర్సులో భాగంగా విద్యార్థినులు మిల్కీ మష్రూమ్ పెంపకాన్ని నేర్చుకుని బుధవారం తమ మొదటి హార్వెస్ట్ విజయవంతంగా పూర్తి చేశారు, బోటనీ విభాగాధిపతి డాక్టర్ పి. సుబ్రహ్మణ్యం మార్గదర్శకత్వంలో విద్యార్థినులు వరి చెత్తను సేకరించి చిన్న ముక్కలుగా కత్తిరించి, స్పాన్ ఉపయోగించి బెడ్స్ సిద్ధం చేసి, కేసింగ్ ప్రాసెస్ పూర్తిచేశారు, పుట్టగొడుగులు పెరిగిన తర్వాత వాటిని స్వయంగా హార్వెస్ట్ చేసి ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సలీంభాషాకి అందజేశారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినులు ఇలా ప్రయోగాత్మకంగా నేర్చుకోవడం ఎంతో అభినందనీయం అని తెలిపారు, బోటనీ విభాగం, కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణవేణి మరియు విద్యార్థినులను అభినందించారు. అనంతరం బోటనీ విభాగాధిపతి డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ కోర్సు ద్వారా విద్యార్థులు పుట్టగొడుగుల పెంపకంలోని అన్ని దశలను స్వయంగా నేర్చుకున్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో కంప్యూటర్ విభాగం హెడ్ ఏ. హరిత, ఎకనామిక్స్ హెడ్ విజయలక్ష్మి, ఉపాధ్యాయుడు గురు మోహన్ రెడ్డి, విద్యార్థినులు పాల్గొన్నారు..

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ భారీ ర్యాలీ



చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా కమలాపురం నియోజకవర్గంలో వైయస్సార్ సీపీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ ఘనంగా జరిగింది. కమలాపురం యూత్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో వేలాదిమంది ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.కమలాపురం గ్రామ చావడి నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. కూటమి ప్రభుత్వంపై వ్యతిరేక నినాదాలతో కమలాపురం దద్దరిల్లింది. అనంతరం డిప్యూటీ తహసిల్దార్‌కు వైయస్సార్ సీపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పోలీసుల నోటీసులు వచ్చినప్పటికీ వెనక్కి తగ్గకుండా ప్రజలతో కలిసి వైసీపీ నాయకులు ముందుండారు. వైయస్సార్ సీపీ ఇన్‌చార్జ్ నరేన్ రామాంజులరెడ్డి మాట్లాడుతూ ఈ ర్యాలీని గ్రాండ్ సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు. కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యం, విద్య పట్ల చిత్తశుద్ధి లేదు. చంద్రబాబు నాయుడు తన స్వార్థ ప్రయోజనాల కోసమే మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరచాలని ప్రయత్నిస్తున్నాడు. జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థుల కోసం 17 మెడికల్ కాలేజీలు స్థాపించి వైద్య విద్యను అందుబాటులోకి తీసుకువచ్చాడు. అయితే చంద్రబాబు పేదల సంక్షేమం కన్నా కార్పొరేట్ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నాడు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జగన్ అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధి సాధించాడు. ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు వైద్యం అందించిన జగన్‌ను, ఇప్పుడు అదే పథకాన్ని అనారోగ్యశ్రీగా మార్చినది చంద్రబాబు.రాష్ట్ర భూములను లక్షల కోట్ల విలువ ఉన్నప్పటికీ అతి చౌకగా విక్రయిస్తూ కార్పొరేట్ పాలన నడిపిస్తున్నాడు. ప్రజలంతా ఈ పరిస్థితిని గమనిస్తున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి.” అని వ్యాఖ్యానించారు.ఈ ర్యాలీలో సీకే దిన్నె మండల కన్వీనర్ గూడప్రభాకర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు అనిల్ రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు మోహన్ రెడ్డి, వాలంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు సదానంద రెడ్డి, బాబు గజ్జలనాగేందర్ రెడ్డి, పుల్లూరు శీను, జై రాం, విజయ్, ఓబుల్ రెడ్డి, ద్వారక వెంకట్ రెడ్డి, మొద్దీన్, ఎంపీటీసీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్‌ను కలిసిన రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు



పులివెందుల మేజర్‌న్యూస్ : తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డిని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా రెడ్డి కమ్యూనిటీ ఎదుర్కొంటున్న విద్య, ఉపాధి, ఆర్థిక మరియు సామాజిక సమస్యలు, పేద రెడ్డి కుటుంబాల పరిస్థితి,యువతకు అవకాశాల లోపం వంటి అంశాలపై చెప్పడం జరిగింది. అదేవిధంగా రెడ్డి కమ్యూనిటీ ఐక్యత, సొసైటీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళికలు వంటి అంశాలపై కూడా పరస్పర చర్చ జరిగింది. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించి, రెడ్డి కమ్యూనిటీ అభివృద్ధి కోసం తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని అన్నారు. రెడ్డి కమ్యూనిటీ అభివృద్ధి కోసం సొసైటీ మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి తెలిపారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన బద్వేల్ జడ్పిటిసి పోలిరెడ్డి



బద్వేల్ మేజర్‌న్యూస్ వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని విజయవాడ తాడేపల్లి ఆయన స్వగృహమునందు బద్వేల్ జిల్లా పరిషత్ సభ్యుడు వంకెల చిన్న పోలి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని తమ ప్రాంతానికి సంబంధించిన పలు సమస్యలపై వివరించారు. సమస్యలపై స్పందించి రానున్నది మన ప్రభుత్వమే కాబట్టి ఎలాంటి అధైర్యపడవద్దని మన కార్యకర్తలకు అండదండలాగా ఉండాలని వారికి సూచించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టు శారద పుష్పగుచ్ఛం అందజేశారు.

# జగన్ ఆశయాలకు తూట్లు.. బినామీల కోసం బాబు పాట్లు

## పీపీపీ విధానానికి స్వస్తి చెప్పకుంటే ఉద్యమం తీవ్రతరం

### మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ కడప నగరంలో బుధవారం వైకాపా ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. నగరంలోని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. ఈ సందర్భంగా అంజాద్ భాష మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించిన పై యువత పెద్ద ఎత్తున కడప నగరంలో కదం తొక్కడం సంతోషకరమన్నారు. స్వతంత్ర భారతదేశంలో కనీ విని ఎరుగని రీతిలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సాధించి.. జాతికి అంకితం చేసిన ఘనత నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. వైయస్ జగన్ ఆశయానికి తూట్లు పొడుస్తూ వాటిని తమ బినామీలకు కట్టబెట్టే ప్రయత్నాన్ని మానుకోవాలని హితవుపలికారు. విద్యార్థులు,యువత, మహిళలు రోడ్డెక్కి ఉద్యమిస్తున్నా కూటమి సర్కార్ పట్టించుకోకపోవడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి, అన్నమయ్య జిల్లా పరిశీలకులు సురేష్‌బాబు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ రంగ సంస్థలను తన కోటరీకి ధారాదత్తం చేసిన చంద్రబాబు ప్రస్తుతం ఆంధ్ర యువతకు ఆశాదీపమైన మెడికల్ కాలేజీలను తన స్వప్రయోజనాలకోసం తన మిత్రులకు, బినామీలకు ధారాదత్తం చేయాలని చూస్తున్నాడని నిప్పులు



చెరిగారు. మెడికల్ కాలేజీలను పీపీపీ విధానం నిర్ణయానికి స్వస్తి పలికి ప్రభుత్వం నిర్మించకుంటే వైయస్ఆర్ సీపీ నేతృత్వంలో తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, ఇంచార్జ్ మేయర్ ముంతాజ్ బేగం, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, కడప నియోజకవర్గ పరిశీలకులు గురు మోహన్,వైకాపా యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ముడమాల గురు ప్రసాద్, రాష్ట్రస్థాయి నాయకులు, మండల జోన్ అధ్యక్షులు, విద్యార్థులు, యువకులు, మహిళలు, జిల్లా, నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు, వైయస్ఆర్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# నేడు దివ్యాంగుల వైకల్య నిర్ధారణకు సదరం స్లాట్ బుకింగ్

## టీడీపీ బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** పట్టణ పరిధిలోని దివ్యాంగుల వైకల్య నిర్ధారణ సర్టిఫికెట్ కొరకు గురువారం సదరం స్లాట్ బుకింగ్ సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఏ దివ్యాంగుడు పింఛన్ కొరకు ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు అదే విధంగా నకిలీ ధ్రువపత్రాలు పొందిన వికలాంగులను తొలగించేందుకు కూటమి ప్రభుత్వం నూతనంగాదివ్యాంగుల వైకల్య నిర్ధారణ సర్టిఫికేట్ కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న సదరం క్యాంప్కు సంబంధించిన స్లాట్ బుకింగ్ నవంబర్ 14న ప్రారంభమవుతోంది. అర్హులైన వారు తమ గ్రామ / వార్డు సచివాలయం ద్వారా స్లాట్ బుక్ చేసుకొని ఈ అవకాశం దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# లంకమల క్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలి

## క్షేత్రము నందు మౌలిక వసతులు కల్పించాలి

### ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి

బద్వేల్ మేజర్‌న్యూస్.. బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని లంకమల అటవీ ప్రాంతంలో వెలసియున్న లంకమల్ల పుణ్యక్షేత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం పర్యాటకంగా అభివృద్ధి చేయాలి అని అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం కొరకు క్షేత్రమునందు మౌలిక వసతులను కల్పించాలిఅని ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలిపారు. పుణ్యక్షేత్రమైన లంకమల రామలింగేశ్వర ఆలయ పరిసర ప్రాంగణంలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు.బుధవారం తన పార్టీసభ్యులతో ఆప్రాంతాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ లంకమల ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని మహాశివరాత్రి రోజులలోనేకాకుండా శ్రావణమాసం కార్తీక మాసాలలో, వర్షాలు పడిన ప్రతి సందర్భంలోనూ జలపాతాలను అస్వాదించటానికి, పకృతి అందాలను తిలకించటానికి, జన సందర్శన ఎక్కువైందని, ఈ ప్రాంతానికి వస్తున్న ప్రజలకు కనీస అవసరమైన విద్యుత్తు, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, రహదారిలోని వంకలపై వంతెనలు, తదితర మౌలిక వసతుల కల్పనకు నోచుకోలేదని, ప్రభుత్వాలు, దేవాదాయ శాఖ వారు ఈ ప్రాంతాన్ని పర్యాటికంగా అభివృద్ధి చేయాలని, అయన కోరారు.సహజ సిద్ధంగా ఏర్పడిన ఎత్తైన జలపాతఅందాలను సందర్శించడానికి, అందులో తక్కువ సంఖ్యలో తిరగటానికి వెసలపాటయితే! నీటిపై తేలాడే తేప్పలను లైఫ్ జాకెట్లు, ట్యూబులు, గజ



ఈతగాల్ల సంరక్షణలో ఏర్పాటు చేయగలిగితే! అందులో తిరగటానికి ఆ మధురానుభూతిని ఆస్వాసించడానికి అక్కడికి వచ్చే సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, అయన వివరించారు. వర్షాలు పడిన వంటలు చేసుకోవడానికి వసతిని సమకూర్చాలని, ప్రజలకు దేవాదాయ శాఖ, దాతల సహాయంతో షెల్టర్లను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో, విశ్వ ప్రసాద్ రెడ్డి, కొండారెడ్డి, గపూర్, సికిందర్, రాజు నరసింహారెడ్డి, లక్ష్మీదేవి, సావిత్రమ్మ, చాపల సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# శిక్షణ కార్యక్రమానికి హాజరుకండి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడులో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్ బీ విలేకరులతో మాట్లాడుతూ కలసపాడు మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సభా భవనం నందు సర్పంచులకు, ఉప సర్పంచ్లకు, పంచాయతీ కార్యదర్శులకు నేడు 13.11.2025 వ తారీఖున శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది మరియు రేపు 14.11.2025 వ తారీఖున మండల రిసోర్స్ పర్సన్ ఆధ్వర్యంలో వివో ఏ లకు అధ్యక్ష, ఉపాధ్యక్షులకు తెలిపారు మెంబర్లకు శిక్షణ కార్యక్రమం కలసపాడు మండలంలోని అన్ని గ్రామాల కు క్లీన్ అండ్ గ్రీన్ పైన శిక్షణ ఉంటుందని కలసపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. మహబూబ్ బీ. తెలిపారు.

# ఎన్ని కేసులు పెట్టినా..తగ్గేదేలే..!

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** తమపై ఎన్ని కేసులు పెట్టినా..తగ్గేదే..లేదని,మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా అన్నారు. మెడికల్ కాలేజీ ప్రైవేటికారణకు వ్యతిరేకంగా బుధవారం జరిగిన శాంతియుత నిరసన అడ్డుకోవాలని చూస్తున్న కూటమి ప్రభుత్వం చూస్తోందని ఆయన ధ్వజమెత్తారు.తన నివాసం వద్దకు పోలీసులు చేరుకొని ఆంక్షలతో కూడిన నోటీసులు జారీ చేస్తున్న వైనం పై మండిపడ్డారు.ఎన్ని కేసులు పెట్టుకున్న జగనన్న పై ఉన్న అభిమానం తగ్గదన్నారు. కేసులు పెట్టే కొద్ది మాలో పార్టీ పై ఉన్న అభిమానం ఇంకా పెరిగే స్థితికి వెళ్తుందన్నారు.పోలీసులు పెట్టే కేసులకు భయపడి ఇంట్లో కూర్చునే పరిస్థితి వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు గాని లేదని స్పష్టం చేశారు.



# ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ

## మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మైదుకూరులోని అంకాలమ్మ దేవాలయం దగ్గర నుంచి మండల అభివృద్ధి అధికారి కార్యాలయం వరకు వైయస్సార్సీపీ శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి శ్రీధర్‌ఈ నాయుడుకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రఘురామిరెడ్డి మాట్లాడుతూ..విద్యకు ఎక్కడ లేని విధంగా ప్రాధాన్యత ఇచ్చి ప్రతి ఒక్క ఎలిమెంట్ స్కూల్లో కూడా ఇంగ్లీష్ మీడియం ఉండాలని ఉద్దేశంతో జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడితే దానిని హేళన చేసి వాళ్ళ పిల్లలను మాత్రం ఇంగ్లీష్ మీడియంలో చదివిస్తున్నారని అదే రకంగా నాడు నేడు కింద స్కూళ్లను అందంగా తీర్చిదిద్ది మన మైదుకూరును అభివృద్ధి చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనన్నారు. ఎలిమెంట్ స్కూల్, హై స్కూల్, అప్పర్ ప్రైమరీ స్కూల్‌లను నాడు నేడు కింద అభివృద్ధి చేసింది వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. రెండు అర్బన్ ప్రాథమిక హెల్త్ సెంటర్లు నిర్మించామని. ఆరు బ్రాంచ్‌లతో పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభం చేయడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో డిగ్రీ కళాశాలకు ఐదు ఎకరాల స్థలం కేటాయించి నిర్మించడం జరిగిందన్నారు. ప్రతి ఒక సచివాలయంలో కూడా వైయస్సార్ ఆరోగ్య కేంద్రాలు నిర్మించి 100రకాల మందులు అందుబాటులో ఉంచామన్నారు. ఈ రోజు ఏ గ్రామానికి వెళ్లిన రైతు భరోసా కేంద్రాలు, పబ్లిక్ హెల్త్ కేంద్రాలు,, కనిపిస్తాయో లేదో చెప్పమని ప్రశ్నించారు. నేడు వైస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో 17మెడికల్ కళాశాలలకడితే వాటిని పూర్తి చేయడం చేతగాక ప్రవేట్‌పరం చేస్తున్నావే. పేద విద్యార్థులు డాక్టర్ లు కాకుండా చేస్తున్నావే నీకు పేదల మీద దయ ఉన్నట్లేనా,, ఈ ప్రభుత్వంలో ఎక్కడైనా ఒక్క చోట అభివృద్ధి జరిగిందని చూపగలరా అని అన్నారు. సంవత్సరానికి 3గ్యాస్ సిలిండర్లు ఇస్తానన్నవ్,, ఒక్కరికన్నా ఇచ్చావా,, మహిళలకు నెలకు 15వందలు ఇస్తానాన్నవ్,,, ఒకరికన్నా ఇచ్చావా,, అమ్మవడి ఎంతమందికి ఇచ్చావ్, కాలేజీలల్లో పిల్లల చదువుకు పీజులు కట్టలేక చదువు కోలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. నాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి నెరవేరుస్తూ అదనంగా అనేక పథకాలు అందించామన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కటన్న నెరవేర్చారని నిలదీశారు. 2029లో రాబోయేది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని ఎవరైనా కాంట్రాక్టర్లు తెగించి ప్రభుత్వ వైద్య కాలేజీలలో టెండర్లకు పార్టిసిపేట్ చేస్తే తిరిగి ఆ కళాశాలలను ప్రభుత్వపరం చేసుకోవడం ఖాయమన్నారు. నూరు ఆరైనా మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం కానీయమని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి, మైదుకూరు మండల వైస్ ప్రెసిడెంట్ ఊటుకూరు రఘురామిరెడ్డి, చాపాడు మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, అట్లూరు వెంకటసుబ్బారెడ్డి, గుడిపాడు బాబుల్ రెడ్డి, కాజీపేట రాఘవరెడ్డి, ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి, శెట్టిపల్లె సిద్ధారెడ్డి, రెడ్యాం శేఖర్ రెడ్డి,నేట్లపల్లి శివరాం, చింతకుంట బ్రహ్మయ్య, (బుజ్జి) మూలె సుధాకర్ రెడ్డి,మూలే భరత్ రెడ్డి, షరీఫ్, పల్లెపోతుల కిరణ్మయి పాల్గొన్నారు.

# పరిహారం చెల్లింపులో న్యాయం చేయాలి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** చాగలమర్రి, వేంపల్లె జాతీయ రహదారి ఎన్.హెచ్ 440 జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లింపులో జాతీయ రహదారి విస్తరణ పరిహారం చెల్లింపులో తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కొత్తపల్లె పంచాయతీ పరిధిలో విలువైన భూములు, ఇళ్ల స్థలాలు కోల్పోతున్న అధికారులు వారి సమస్యలు నేటికీ పరిష్కరించడం లేదన్నారు. మున్సిపల్ కార్యాలయం ప్రకటన మేరకు ఈ ప్రాంతంలో సెంటుకు 2,67,000 రూపాయల నష్టపరిహారం నిర్ణయించారని, వాస్తవంగా అంతకన్నా ఎక్కువ పలుకుతుందన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 11న జాయింట్ కలెక్టర్ నిర్వహించిన గ్రామ సభలో నష్టపరిహారం చెల్లింపుపై ఆందోళన వ్యక్తం చేయడంతో పాటు డిమార్ట్ లావాదేవీలను పరిగణలోకి తీసుకోవాలని కోరగా పరిశీలిస్తామని జేసి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తమ అభ్యంతరాలను జేసి, ఆర్డీవోల దృష్టికి తెచ్చినా పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అక్టోబర్ 7న స్పందన లో జేసి కి వినతిపత్రం అందించామని వారు పరిహారం సరిపోకపోతే ఆర్బిట్రేటర్‌ను ఆశ్రయించాలని సూచించారు. భూములు కోల్పోయిన వారిపై అధికారులు వ్యవహరిస్తున్న తీరు దారుణమని తెలిపారు. డీమార్ట్ భూముల అమ్మకాల ఆధారంగా నష్టపరిహారం చెల్లింపు పై పున:సమీక్షించాలని కోరారు. నాగార్జున, నారాయణరెడ్డి, జిలానీ బాష పాల్గొన్నారు.



# కూటమితోనే ఎర్రగుంట్ల అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)



అందులో భాగంగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా రాష్ట్రంలో సుమారు మూడు లక్షల గృహాలను మంజూరు చేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు . గత వైఎస్ఆర్ ప్రభుత్వంలో ఒక్కో గృహానికి రూ.1,80 లక్షలుమాత్రమే ఇచ్చేవారని ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఒక్కొక గృహానికి రూ .2.50 లక్షలు చొప్పున లబ్ధిదారులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఒక్క ఎర్రగుంట్ల పట్టణంలోనే 115 గృహాలు లబ్ధిదారులకు మంజూరి అయినట్లు తెలియజేశారు.

**బైపాస్ రోడ్డుతో మారనున్న ఎర్రగుంట్ల రూపురేఖలు**

ఎర్రగుంట్ల మీదుగా జాతీయ రహదారులు నిర్మాణం జరుగుతుండడంతో ఎర్రగుంట రూపురేఖలు మారిపోయే అవకాశం ఉందని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. ముద్దనూరు నుంచి కడప వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి తోపాటు చిలమకూరు ఎర్రగుంట్ల చుట్టూ బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగుతుందని అన్నారు అలాగే బెంగళూరు విజయవాడ గ్రీన్ ఫీల్డ్ ఆరు లైన్ల జాతీయ రహదారి నిర్మాణంలో ఉందని అన్నారు. ఈ రోడ్లన్నీ పూర్తి అయితే ఎర్రగుంట్ల చుట్టూ బైపాస్ రోడ్డు వస్తుందని దీంతో ఎర్రగుంట రూపురేఖలు మారిపోతాయి అన్నారు అంతేగాక స్థలాలకు కూడా ధరలు పెరిగి పోతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఏం హర్షవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేష ఫణి, కూటమి మండల ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి, హౌసింగ్ పీడీ రాజారత్నం, డిఈ రాజశేఖర్, ఏఈ రామకృష్ణ, మెప్మా టిఎంసి నాగేంద్ర టిడిపి మండల అధ్యక్షులు మేకల మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సంజీవరెడ్డి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ కత్తి వీర ప్రతాపరెడ్డి లతోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి మండల ప్రచార కమిటీ సెక్రటరీగా పెసల గణేష్



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ సెక్రటరీగా పట్టణానికి చెందిన ఆర్యవైశ్య నాయకులు పెసల గణేష్ నియమితులయ్యారు. వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి ,ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డి, నియోజకవర్గం సమన్వయకర్త రమణారెడ్డి, మరియు జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు రాజీవ్ భాషల సూచనల మేరకు గణేష్ ను నియమించడం జరిగిందన్నారు.

## బాలికల భవిష్యత్తుకు బంగారు బాట



**రాజుపాలెం,మేజర్‌న్యూస్:** అందరూ సమన్వయంతో బాలికల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ప్రొద్దుటూరు ఐసిడిఎస్ రూరల్ సిడిపిఓ అరుణ కుమారి అన్నారు అర్కటవేముల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన బాలికే భవిష్యత్తు మండల స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ బాలికల ఆరోగ్యం విద్య సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు బాలికలను సాధికారత దిశగా ఎదగనిస్తేనే వారి భవిష్యత్తుకు భరోసా ఉంటుందన్నారు ఐ సి పి ఎస్ జిల్లా ప్రొటెక్షన్ ఆఫీసర్ సునీత మాట్లాడుతూ ప్రతి తల్లి తండ్రి పిల్లలు పాఠశాల నుంచి వచ్చిన వెంటనే వారితో మాట్లాడేందుకు సమయం కేటాయించి బాలికల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారుఆ గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆడపిల్లలు దేశానికి గర్వకారణమని ఈ రోజుల్లో కుటుంబానికి తల మానికంగా ఉన్నారన్నారు ఉపాధ్యాయులు కంబగిరి మాట్లాడుతూ పాఠశాల స్థాయి లోనే బాలికలకు స్వీయ రక్షణ పై అవగాహన కల్పిస్తూ వారు అన్ని రంగాల్లో అభి వృద్ధి చెందేందుకు తోడ్పడాలని తెలిపారు.సమావేశంలో ఉపాధ్యాయులు మహబూ బాషా శ్రీనివాసులుప్రసాదరెడ్డివెంకటరమణవైద్యశాఖ అధికారులు లక్ష్మీనారా యణ జోత్స్న రజని దేవి గ్రామ పంచాయతి అధికారి లీలావతి ఐసిడిఎస్ సూపర్వైజర్లు రఫియా భాను ఈశ్వరమ్మ నాగరత్నమ్మ విజయేశ్వరి అంగన్ వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమలాపురంలో రూ.1.26 లక్షలతో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

**స్వయం సహాయక సంఘాలు, చిరు వ్యాపారులకు మెగా చెక్కుల పంపిణీ – ప్రజా సమస్యల పరిష్కారమే నా ధ్యేయం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి**





**కమలాపురం మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల అర్జీలను స్వీకరించిన కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ప్రజల నుంచి అందిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించినట్లు తెలిపారు, ప్రజల సేవే తనకు ప్రధాన ధ్యేయమని, ప్రజల అర్జీలు పరిష్కారం తొందరగా అవ్వాలన్నారు, ప్రజాదర్బార్‌లో అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మాక్ అసెంబ్లీకి ఎంపికైన వడ్ల తేజ నరసింహాచారిని ఎమ్మెల్యే అభినందించారు. తరువాత కమలాపురం నగర పంచాయతీ పరిధిలో పాత స్టేట్ బ్యాంకు వద్ద నుండి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వరకు రూ. కోటి 26 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు, అలాగే 8 స్వయం సహాయక సంఘాలకు రూ. 1 కోటి 5 లక్షల రూపాయల మెగా చెక్కును, 115 మంది చిరు వ్యాపారులకు పీఎం స్వాలంబన పథకం కింద రూ. 17 లక్షల 25 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ, బ్యాంకు సిబ్బంది, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, వెలుగు సిబ్బంది, అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా కర్తవ్యం. ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయి. ప్రజలకు మేలు చేకూరే విధంగా అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు కమలాపురం పంచాయతీలోని అన్ని వార్డులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ప్రతిరోజు రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నదేయంగా పనిచేస్తున్నారన్నారు, వారి సహకారంతో కమలాపురం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు, నగర పంచాయతీ అభివృద్ధిలో భాగంగానే పాత స్టేట్ బ్యాంకు నుంచి పాలిటెక్నికల్ వరకు రూ కోటి 26 లక్షలతో సిసి రోడ్డు భూమి పూజ చేయడం జరిగిందన్నారు, అదే విధంగా జనవరిలో ఫ్లైఓవర్ పనులు, ఇంకా కమలాపురం నగర పంచాయతీ అభివృద్ధిలో భాగంగా రెండు కోట్ల రూపాయలకు టెండర్లు కూడా పిలిచామని ఇవి కూడా త్వరగా పూర్తవుతాయన్నారు, ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ కిరణ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మార్పురి మేరి, నగర పంచాయతీ కమిషనర్ ప్రహ్లాద్ బ్యాంకు మేనేజర్లు లక్ష్మీనారాయణ, సుబ్బారెడ్డి మండల విద్య అధికారులు బేబీ, సువాసిని,, టిడిపి నాయకులు ఖాదర్బాషా కంకర సుబ్బారెడ్డి దివాకర్ రెడ్డి రాఘవరెడ్డి టీవీ సుబ్బారెడ్డి అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శెట్టివారిపల్లె రబీ పొలం పిలుస్తోంది కార్యక్రమం



**మైదుకూరు,మేజర్‌న్యూస్:** మైదుకూరు మండలంలోని శెట్టివారిపల్లె, కేశలింగాయపల్లె గ్రామాలలో బుధవారం మైదుకూరు మండల వ్యవసాయ అధికారి ఈ.బాల గంగాధర రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరము ఏవో మాట్లాడుతూ ఈ గ్రామాలల్లో సాగు చేసిన పంటల స్థితిగతుల గురించి రైతులతో చర్చించడం జరిగింది. ఖరీఫ్ పంట కాలం పూర్తయిందని, ఇప్పుడు రబీ సీజన్ కాబట్టి విత్తబోయే రైతులు రబీ సీజన్‌లో తమ పంట వివరాలను నమోదు చేయించు కావాలని తెలిపారు.అలాగే ప్రభుత్వం ద్వారా వచ్చే అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల గురించి అర్హులు మరియు అనర్హులు ఎలా అవుతారు అనే దాని గురించి రైతులకు వివరించడం జరిగింది. భూమాత రక్షణ కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా ఎరువుల వినియోగాన్ని మరియు అవసరమైన మేరకు మాత్రమే ప్రోత్సహించే దిశగా ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీఎంఐపి నుండి సిద్ధారెడ్డి మాట్లాడుతూ డ్రిప్పు,స్ప్రింక్లర్లు వాటికి సంబంధించిన సబ్సిడీ వివరాలు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమములో సెరికల్చర్ అధికారి గుర్రప్ప, వ్యవసాయశాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణం స్లాబ్ కొరకు విశ్రాంత ఎంఈఓ సదాశివా రెడ్డి 10 వేలు విరాళం

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణం వైయస్ జగనన్న కాలనీ వెళ్లే 100 అడుగుల దారిలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి భవన నిర్మాణం లో భాగంగా సోమవారం నుండి మొదలు పెడుతున్న స్లాబ్ పనుల కొరకు దేవిరెడ్డి.సదాశివా రెడ్డి 10 వేల రూపాయలు విరాళం స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కు భవన నిర్మాణం ఆవరణలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంత మండలాధికారి దేవిరెడ్డి సదాశివా రెడ్డి మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్వహిస్తున్న విద్య, వైద్య, పర్యావరణ కోవిడ్ ప్రకృతి విపత్తు లలోను, నేత్రదానం లాంటి విశిష్ట సేవలకు ప్రతిఒక్కరు చేయూత ఇవ్వాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఈ భవన నిర్మాణంలో భాగంగా స్లాబ్ పనులకు చేయూత అందించిన సదా శివారెడ్డికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి సభ్యులు సురేష్, రాజా, రవికుమార్,రామ్ రాఘవేంద్ర రెడ్డి,లక్ష్మణ్ రెడ్డి, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో ఎస్టీ హాస్టల్ స్థలం కేటాయింపుపై ముందడుగు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల ఇంచార్జి బీటెక్ రవి చొరవతో, ఎస్టీ ట్రైబల్ విద్యార్థుల హాస్టల్ కోసం దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న స్థల సమస్య పరిష్కారం అయ్యే విధంగా సంబంధిత అధికారులతో చర్చించారు. ఎస్టీ ట్రైబల్ హాస్టల్ నిర్మాణం కోసం స్థలం కేటాయింపు గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంది.ఈ విషయంపై బీటెక్ రవి తక్షణమే స్పందించి, రెవెన్యూ శాఖ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ఆయన ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు వెంటనే పనులు ప్రారంభించారు ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపిన మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి కి కడప జిల్లా ఎస్టీ ట్రైబల్ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.


నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న నేటి దినపత్రిక సూర్యకు

**విలేకరులు కావలెను.**

**కడప జిల్లా :** జమ్మలమడుగు, బ్రహ్మంగారి మఠం, పెద్దముడియం, మైలవరం, వి.ఎన్.పల్లి, గోపవరం

సంప్రదించాల్సిన నెంబర్లు :

9985763242, 8885763242,

## ఉపాధ్యాయ సంఘం జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా పత్తూరు ఓబన్న



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ ఏపీ 79వ కౌన్సిల్ సమావేశం లో జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా ఎంపీపీఎస్ బి.సీ కాలనీలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పత్తూరు ఓబన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా వెంకటరామిరెడ్డి,జిల్లా ఫైనాన్స్ కమిటీ సభ్యుడిగా కరిముల్లా కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కూశెట్టి పాలకొండయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా, ఉపాధ్యాయ రంగాల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాకు ఎన్నికైన నేతలకు ఎస్టీయూ ఖాజీపేట మండల శాఖ అధ్యక్షుడు యం. శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జి. సుబ్బారెడ్డి, ఆర్థిక కార్యదర్శి నాగరాజు, ఎస్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## స్వామియే శరణమయ్యప్ప



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని మైత్రి లేఔట్ నందు కూరగాయల శివ చిన్న బ్రదర్స్ నివాసంలో బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి అంబులపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురు స్వామి హర స్వామి ఆధ్వర్యంలో అంబులం ఏర్పాటు చేసి స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోషను విలపించారు. అయ్యప్ప స్వామి భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి భజనలు చేస్తూ అయ్యప్ప స్వామి అంబులం పూజలో పాల్గొన్నారు. శరణమయ్యప్ప పంపా వాస శరణమయ్యప్ప పార్వతీపుత్ర శరణమయ్యప్ప అంటూ భజన గీతాలతో అందరినీ స్వామియే శరణమయ్యప్పశరణు ఘోషతో స్వామియేశరణమయ్యప్ప శరణమయ్యప్ప అంటూ భజన గీతాలతో అందరినీ ఆకట్టుకున్నారు. కార్తీకమాసంలో అయ్యప్ప స్వామికి వివిధ రూపాలలో అంబుల పూజతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. వందలాదిమంది అయ్యప్ప భక్తులు కూడా ఈ అంబులం పూజలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను తీసుకుంటారు అనంతరం నవీన్ చిన్న బ్రదర్స్ అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు.

## కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలి

### బిజెపి సీనియర్ నాయకుడు సతీష్‌రెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్ ను తెల్ల రేషన్ కార్డు కలిగిన సామాన్య ప్రజలు సద్విని యోగం చేసుకోవాలి.బిజెపి సీనియర్ నాయ కుడు సతీష్ రెడ్డి ప్రకటన ద్వారా తెలిపారు. ఈ పథకానికి ప్రభుత్వ ఉద్యోగులు తప్ప. కూలీలతో పాటు అందరు అర్హులేనని అదేవిధంగాతెల్ల రేషన్ కార్డు తప్పని సరి అన్నారు. ఏడాదికి రూ 22 మాత్రమేఅని 5 సంవత్సరాల ప్రీమియం 110 రూపాయలు ఒకేసారి చెల్లించాలిఅన్నారు. ఈ పథకానికి అర్హులు ఎవరెవరు అంటే 18 నుండి 55 సంవత్సరాలు ఉన్న స్త్రీ,పురుషులు అర్హులు. ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఎలాంటి కూలీలైన,ఇతరులైన ఇందులో చేరవచ్చు. రేషన్ కార్డు,ఆధార్ కార్డు,జిరాక్స్ జత చేయాలి.బ్యాంకు చలానా జత చేసి లేబర్ ఆఫీస్ లో ఇవ్వాలి. ఈ పాలసీ వల్లప్రయోజనాలు పాలసీదారు సహజ మరణం పొందితే రూ.1,30,000లు ఇన్సూరెన్స్ అలాగే ప్రమాద వశాత్తూ మరణం వల్ల రూ.6,00000, ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు వుంటే ఒకొక్క రికి వివాహ నజరానాగా రూ. 30,000, ప్రసవ కానుకగా రెండు ప్రసవాల కు రూ. 30,000 చొప్పున వచ్చే అవకాశం ఉంది.1 సంవత్సరం పాలసీ పొం దిన తరువాత లబ్ధిదారునికి ప్రమాదం జరిగి 50% వికలాంగులుగా ఉంటే 2.50 లక్షలు,అదే 100% ఉంటే 5 లక్షల పరిహారం పొందే అవకాశం ఉంది అన్నారు.ఈ లేబర్ ఇన్సూరెన్స్ ఒకసారి 110/-రూ.చెల్లిస్తే 5 సంవత్సరాల వరకు చెల్లించనక్కర్లేదు.అంటే మీరు చెల్లించేది సంవత్సరానికి రూ.22/- ఇలాంటి ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి అత్యంత అవసరమైనవి ఆయన వివరించారు.కావున వెంటనే మీ మండలంలోని కార్మిక అధికారిని(లేబర్ ఆఫీసర్) ఎంపిడివో, ఎమ్మార్వో కార్యాలయాల నందు సంప్రదించాలన్నారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ఢిల్లీలో బాంబు దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**మత విద్వేషాలను రెచ్చగొట్టే విధానాలను మానుకొని ఉగ్రవాదంపై దృష్టి పెట్టాలి**

**సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ చంద్రశేఖర్**

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** ఢిల్లీలో బాంబు దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలిఅనిసిపిఐ ఎం. ఎల్ లిబరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్రశేఖర్ తెలపాలి.ఈనెల 10వ తేదీన ఢిల్లీ మహానగరంలో ఎర్రకోట పక్కనే జరిగినటువంటి బాంబు పేలుడు కేసులో ప్రాణాలు కోల్పోయిన 12 మంది మృతికి కారకులైన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, ఉగ్రవాద చర్యలను పసిగట్టడంలో కేంద్ర నిఘా ప్రభుత్వం, హోం శాఖ పూర్తిగా వైఫల్యం చెందిందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు కే. జకరయ్యలు తెలిపారు. బుధవారం ఉగ్రవాద చర్యలను నిరసిస్తూ సమావేశంలో వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రాజధానిలోని ఢిల్లీ నగరంలోని ఇటువంటి పేలుళ్లు జరుగుతుంటే మారుమూల ప్రాంతాలలో శాంతి భద్రతలు ఎలా కల్పించగలరో కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని, ఢిల్లీ నగరానికి చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలలో అనేక పేలుడు పదార్థాలు తుపాకులు బయటపడటం, నెట్వర్క్ సంస్థల ద్వారా చూస్తుంటే చాలా తీవ్రమైనటువంటి చర్యలకు ఉగ్రవాదులు దాడులకు ప్రయత్నించడం చేసినట్టు తెలుస్తుందని వారన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం యొక్క నిఘా సంస్థలు ఎందుకు పసిగట్ట లేకపోతున్నాయో కేంద్ర ప్రభుత్వం పెద్దలు సమాధానం చెప్పాలని వారు కోరారు. కేంద్రంలో నక్సలైట్లను ఉక్కు పాదంతో అణచివేస్తామని చెప్పే కేంద్ర హోం మంత్రి అమిత్ షా గారు ఉగ్రవాదులను ఎందుకు అనచలేకపోతున్నారు సమాధానం చెప్పాలని దీనిని పునర్ ఆలోచించుకోవాలని, మోడీ, అమిత్ షాలు ఉగ్రవాదులను ప్రేరేపిస్తున్నారా లేక అణచివేయడానికి ప్రయత్నిస్తున్నారు అర్థం కావడంలేదని వారు ఆవేదన వ్యక్తం




చేశారు. దేశ రాజధానికి చిహ్నమైన ఎర్రకోట పక్కనే 12 మందిని ఉగ్రవాదులు ప్రజలను పొట్టన పెట్టుకోవడం బాధాకరమని , దీనిపైన ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సీరియస్ గా ఆలోచించి నిఘా సంస్థలను అలర్ట్ చేసి ఉగ్రవాదులను కఠినంగా శిక్షించి వాళ్లను కోర్టు ముందు నిలబెట్టి శిక్ష పడే విధంగా, ఇటువంటి సంఘటనలు జరగకుండా చూసే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. బాబు దాడిసంఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయిన వారందరి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని , వృద్ధులకు ఒక్కొక్కరికి కోటి చొప్పున పరిష్కారం ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు అనిల్, ఏరియా కమిటీ సభ్యులు రామరాజు, బాబు , విజయరావ్, జయరామరాజు, నారాయణ, చంద్రపాల్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో జానపద కళలకు జీవం పోయాలి

**ప్రముఖ శిల్ప చిత్రకారిణి గొల్లపల్లి మంజులరాణి**

**కళారత్న బిరుదాంకితులు గొల్లపల్లి జయన్న**

**కాశినాయన. మేజర్‌న్యూస్.** ఆంధ్ర తెలంగాణ రెండు రాష్ట్రాలలో గ్రామీణ ప్రాంతాలలో జానపద చెక్కభజన కళలకు జీవం పోసి పోయాలని ప్రముఖ శిల్ప కళా రత్న బిరుదాంకితులు గొల్లపల్లి జయన్న వారి సతీమణి శిల్ప చిత్రకారిణి గొల్లపల్లి మంజులరాణి అన్నారు. మంగళవారం వారు జానపద సంస్కృతి కలలపై మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో అడుగంటి పోతున్న చేతి వృత్తులు, శిల్పకళా నైపుణ్యాలు, చెక్కభజన, డప్పు, కర్ర సాము లాంటి, వాటిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి గురించి, మారుమూల ప్రాంతాల్లో ఉన్న వారిని అన్ని రంగాలలో ముందుకు తీసుకొచ్చే విధంగా తగిన ప్రణాళికలు వేయాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు చేస్తున్న కళాకారుల కుటుంబాలను ఆదుకోవాలని ఆమె అన్నారు. ఇటీవల కడప జిల్లా బొజ్జ వారి పల్లి గ్రామం వద్ద ఒక గొప్ప జానపద కళాకారుడు రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత, మరియు చెక్కభజన సామ్రాట్, మరియు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీద హంస అవార్డును తీసుకున్న శ్రీ ఎస్. భజన పుల్లయ్య అనుకోని విధంగా మరణించాడు. ఈ అకాల మరణంతో వారి కుటుంబ సభ్యులందరూ తీవ్ర బాధలతో ఉన్నారని, ఇప్పటికీ కోలుకోని స్థితిలో ఉన్నారని, ఈ విషయాలను ప్రభుత్వం గమనించి వారి కుటుంబానికి శాశ్వత జీవనోపాధి కల్పించేలా, వయసుతో పరిమితం లేకుండా బాధితురాలికి పెన్షన్ , మరియు ఇల్లు, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆమె అన్నారు. చనిపోయిన భజన పుల్లయ్య పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో జానపద చెక్కభజనలో ఫెకల్టీ గా ఉన్నారని, ఆయన తన 50 సంవత్సరాలు జీవిత చరిత్రను చెక్కభజనకే అంకితం చేసిన ఘనత ఆయనకే ఉందని, ఆనాటి ముఖ్యమంత్రి అయిన ఎన్ టి రామారావు , నేదులపల్లి. జనార్దన్ రెడ్డి. చంద్రబాబు నాయుడు, అప్పుడు రాష్ట్రపతి అటల్ బిహారి వాజ్పేయి తో కలసి అవార్డులు తీసుకున్నారని అన్నారు. ఓ మారుమూల కు గ్రామంలో జన్మించిన ఈయన అనేక దేశాలలో భారతీయ సంస్కృతిని కళ్ళ



కట్టినట్టు రామాయణము, భారతము, భాగవతము, వీటన్నింటి నుండి పాటలు తయారుచేసి రాత్రిపూట గ్రామీణ ప్రాంతాలలో ఆనందంగా కోలాటం చెక్కభజన లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి అందరినీ ఆనందింప చేశారు. చనిపోయిన ఈయనకు పద్మశ్రీ అవార్డుకు తగిన అర్హతలు అన్నీ ఉన్నాయని వీటిని ఉన్నతాధికారులు పరిశీలించాలని వారు తెలిపారు. వీరి కుటుంబానికి చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి వచ్చి వీరి తమ్ముడు సగిలి. డేవిడ్ తెలుగుదేశం దేశం పార్టీలో ఉండి కీలక పాత్ర పోషించి జడ్పిటిసిగా నిలబడి ఓడిపోయి చివరికి మరణించాడు. ఇలాంటి కష్టాలలో ఉన్న నిరుపేదలను ఆదరించాల్సిన బాధ్యత కళ కారులకు ప్రభుత్వానికి ఉందని తెలిపారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ నిరసన

**కమలాపురం మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని కమలాపురంలో నాడు కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని నిరసనగా వైసిపి రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ నరేన్ రామాంజుల రెడ్డి, వైసిపి రాష్ట్ర ఎస్ ఈసి సభ్యులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ, రాజోలి వీరారెడ్డి , మండల కన్వీనర్ లు వైసీపీ నాయకులు కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు, కమలాపురం చావిడి వద్ద నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు వైసీపీ నాయకులు కార్యకర్తలతో ర్యాలీ కొనసాగింది, కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేక నినాదాలతో బుధవారం ఉదయం వైసిపి నాయకులు ర్యాలీకి కమలాపురం నియోజకవర్గంలోని కమలాపురం, చెన్నూరు, పెండ్లిమర్రి, చింతకొమ్మదిన్నె, వీరపునాయనపల్లి, వల్లూరు మండలాల నుంచి నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆలోచన విధానాన్ని వెంటనే విరమించుకోవాలని కోరుతూ కమలాపురం డిప్యూటీ తహసిల్దార్ జ్యోతికి వినతి పత్రం సమర్పించారు, అనంతరం స్థానిక వైసిపి కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు, నరేన్ రామాంజుల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల వైద్య అవసరాల కోసం అప్పటి ముఖ్యమంత్రిగా ఉండిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వైద్య కళాశాలను ఏర్పాటు చేసారన్నారు, కూటమి ప్రభుత్వం అవినీతిమయమై ప్రభుత్వ కళాశాలను ప్రైవేటు వారికి అప్పజెప్పడం ప్రజలకు వైద్యాన్ని దూరం చేయడమేనన్నారు, ఈ ప్రభుత్వం మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ ఆలోచన విరమించుకొనకపోతే బస్మాసుర హస్తాన్ని ప్రసాదించుకున్న వార



వుతారన్నారు, వైసీపీ రాష్ట్ర ఎస్ఈసి సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు వైద్య విద్యను వైద్య సేవలను దూరం చేస్తున్న చంద్రబాబు దుర్మార్గపు పాలన అంతం కావాలన్నారు, ఏ ముఖ్యమంత్రి కూడా తన 5 సంవత్సరాల హయాంలో 17 మెడికల్ కాలేజీలు తేలేదని ఆ ఘనత మన రాష్ట్రానికి తెచ్చిన ఏకైక ప్రజా సేవకుడు జగన్మోహన్ రెడ్డి, అని కొనియాడారు, ఎస్ ఈసి సభ్యుడు రాజోలి వీరారెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉంటే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు, చంద్రబాబు నాయుడు 17 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన సాధించని మెడికల్ కాలేజీలను జగన్మోహన్ రెడ్డి తన ఐదు సంవత్సరాల కాలంలోనే 17 మెడికల్ కాలేజీలను తెచ్చాడన్నారు, ఆరు మండలాల కన్వీనర్లు ఉత్తమ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, రమణారెడ్డి, చీర్ల సురేష్ యాదవ్, అబ్బీరెడ్డి వీరారెడ్డి, మండల జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచులు మాజీ సర్పంచులు మండల అధ్యక్షులు ఉప మండల అధ్యక్షులు, ఇందిరెడ్డి శంకర్ రెడ్డి, గుర్రంపాటి విశ్వనాథరెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇళ్లు నిర్మాణం కాకమునుపే కాంట్రాక్టర్లకు నగదు అందించిన వైసీపీ ప్రభుత్వం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఇళ్లు నిర్మాణం కాకమునుపే గత వైసీపీ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు నగదు అందించిందని కానీ పేదలకు ఇళ్లు మాత్రం అందలేదని బిజేపి పట్టణాధ్యక్షులు వంకదారి నరేంద్ర రావ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ముందుగా ఢిల్లీలో జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ ఘటనలో మృతులకు సానుభూతి తెలిపారు. ప్రధాని మోదీ ప్రతి పేదవారికి సొంత ఇళ్ల వుండాలని యోచించి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇంటి నిర్మాణాలు చేపట్టి, రాష్ట్రాలను భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు. ఈ క్రమంలో ప్రొద్దుటూరుకు 13,500 ఇళ్లు మంజూరు చేసి, రాష్ట్రంలో గతంలో అధికారంలో వున్న వైసీపీ ప్రభుత్వానికి స్థల సేకరణ, ఇంటి నిర్మాణం కోసం ఒక్కో ఇంటికి 1,80,000 రూపాయల నిధులు మంజూరు చేసిందని వివరించారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపిక బాధ్యత గ్రామ, వార్డు సచివాలయాలకు అప్పజెప్పిందన్నారు. కాగా కనీసం 5000 ఇళ్లు కూడా పూర్తి కాకమునుపే సచివాలయ ఉద్యోగులు గత కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేసి, లక్షల రూపాయలు మాయం చేశారని ఆరోపించారు. కావున వెంటనే సచివాలయ ఉద్యోగులు స్పందించి కాంట్రాక్టర్లపై ఒత్తిడి తీసుకుని వచ్చి లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీ, ఉపాధ్యక్షురాలు రెడ్డి ప్రసన్న, కార్యదర్శి హరికృష్ణ, నాయకులు వెంకట నారాయణ, వెంకట నాయుడు, నాగరాజు, వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వైవిఎస్ స్కూల్‌కు కుర్చీల వితరణ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం స్థానిక ఎద్దుల సుబ్బమ్మ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ లో ఎమ్మెల్యే సోదరుడు నంద్యాల ఆనంద భార్గవ రెడ్డి పాల్గొని బాలికలకు స్వీట్ పంపిణీ చేశారు. అదేవిధంగా అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఆఫీసులో 15 కుర్చీలు వితరణ గా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున స్కూల్ అధినేతలు ఇంజా లక్ష్మిరెడ్డి, గుమ్మల రవిశంకర్ రెడ్డి, సాకం నాగేశ్వర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు స్కూల్ హెడ్మాస్టర్ విజయ భాస్కర్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇరువురి యాచకులకు అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో ఒకరు, అన్వర్ థియేటర్ ఆవరణలో మరొకరు గుర్తు తెలియని యాచకులు మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి మూడు రోజులు గడిచినా బంధువులు ఎవరు రాకపోవడంతో పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మోరే లక్ష్మణరావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి బుధవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ను పోలీసులు, పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అశోక్, కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు మరియు ప్రసన్న , సురేష్, మైకేల్ తదితరులు పాల్గొన్నారు.

# మన ప్రజా సేవాసమితి ఆధ్వర్యంలో మౌలానా ఆజాద్ పురస్కార ప్రదానోత్సవం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక ఆంధ్రకేసరి రోడ్డులోని శాంతినికేతన్ హైస్కూల్ లో మంగళవారం రాత్రి మన ప్రజా సేవాసమితి, సంఘ సేవ న్యూస్ ఛానల్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మౌలానా ఆజాద్ పురస్కార ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎడవల్లి రమణయ్య హరికథ భాగవతార్ ప్రార్ధన గీతంతో ప్రారంభించి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల అలంకరించి నివాళులర్పించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఉత్తమ సేవలందించిన ఆరుగురు ఉత్తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు మౌలానా ఆజాద్ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు మన ప్రజా సేవా సమితి సంఘ సేవ న్యూస్ ఛానల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్ తెలిపారు. ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొద్దుటూరు మండల విద్యాధికారిని బి సావిత్రమ్మ మాట్లాడుతూ విద్యావేత్తగా రచయితగా బహుభాషా కోవిదులుగా స్వాతంత్ర్య సమరయోధులుగా కీర్తి గడించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వతంత్ర భారతదేశంలో 11 సంవత్సరాలు ప్రథమ విద్యా శాఖ మంత్రిగా విద్యారంగంలో అనేక నూతన సంస్కరణలను ప్రవేశపెట్టారని అటువంటి మహనీయుని పేరుతో విద్యారంగానికి సేవలందిస్తున్న ఉపాధ్యాయులను సన్మానించి పురస్కారాన్ని అందజేయడం అభినందనీయమని మన ప్రజా సేవాసమితి కార్యవర్గానికి విద్యాశాఖ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నానని తెలిపారు. విశిష్ట అతిథులుగా హాజరైన ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ శ్యాంసుందర్ రెడ్డి మన ప్రజా సేవాసమితి గౌరవాధ్యక్షులు ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి శీను శాంతినికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ షఫీ అహ్మద్ లు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి మహోన్నత వ్యక్తి జయంతిని జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకోవాలని భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సముచితమైనదని భావితరాలు మౌలానా ఆజాద్ వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఉత్తమ సమాజాన్ని ఆవిష్కరింప చేసే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యారంగంలో తమదైన ప్రత్యేక శైలిలో విద్యాభివృద్ధికి విశేష కృషి సల్పుతూ విభిన్న రంగాలలో విశిష్ట సేవలు ద్వారా మార్గదర్శకులుగా నిలిచిన ఉత్తమ ఉపాధ్యాయులను మౌలానా ఆజాద్ పురస్కారంతో సత్కరించడం చాలా గొప్ప విషయమని ఇటువంటి ఉన్నతమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మన ప్రజా సేవాసమితి కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. మౌలానా ఆజాద్ పురస్కారానికి ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లెక్కలవారిపల్లె ప్రధానోపాధ్యాయులు కే నరసింహులు, కొత్త కొట్టాల మున్సిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గౌస్ మొహిద్దీన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లెక్కలవారిపల్లె హిందీ ఉపాధ్యాయులు పి రాజశేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉరుటూరు గణిత ఉపాధ్యాయులు ఏ అబ్దుల్ కరీం, మోడల్ ప్రైమరీ స్కూల్ వి రాజుపాలెం ప్రధానోపాధ్యాయులు అప్సర్ పాషా, లింగారెడ్డి నగర్ ప్రాథమిక పాఠశాల హెడ్ టీచర్ జవహర్ మున్నీర్ లను శాలువా పూలదండ టర్బన్ ప్రశంసా పత్ర సహిత జ్ఞాపిక ఫల తాంబూలాదులతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ బాధ్యతాయుతంగా తమ వృత్తి పట్ల అంకిత భావం కలిగి వృత్తినే దైవంగా భావించి మా పరిధిలో నిస్వార్థంగా విద్యార్థులకు విద్యను అందజేస్తూ వారి ఉన్నతిని కాంక్షించి భిన్న రీతులలో బోధనను సాగిస్తూ మేము పనిచేసిన పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి మా వంతుగా కృషి చేస్తున్నాము మన ప్రజా సేవాసమితి సంఘ సేవ న్యూస్ ఛానల్ కార్యవర్గ సభ్యులు మా సేవలను గుర్తించి జాతీయ విద్యా దినోత్సవం రోజు గొప్ప మార్గదర్శినియుడైన వ్యక్తి పేరు మీద మౌలానా ఆజాద్ పురస్కారాన్ని ప్రధానం చేసి మా గురుతర బాధ్యతను పెంచారని భవిష్యత్తులో కూడా శక్తి వంచన లేకుండా పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు పురస్కారాన్ని అందజేయడమే కాక ఇంతటి ఘనమైన సన్మానాన్ని గావించినందుకు మన ప్రజా సేవా సమితి సంఘ సేవ న్యూస్ ఛానల్ కార్యవర్గం సభ్యులందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మన ప్రజా సేవా సమితి సంఘసేవ న్యూస్ ఛానల్ కార్యవర్గ సభ్యులు ఎస్టియు సంఘ నాయకులు సభ్యులు ఏపీటీఎఫ్ సంఘ నాయకులు సభ్యులు ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ సంఘ నాయకులు సభ్యులు ఎంపీజే సంఘ నాయకులు సభ్యులు శాంతినికేతన్ హై స్కూల్ యాజమాన్యం ఉపాధ్యా యినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయవద్దు

**విద్యార్థులు, ప్రజలనుండి విశేష స్పందన**

**పులివెందులలో భారీ నిరసన ర్యాలీ ర్యాలీలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి**





పులివెందుల, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలని చూస్తుందని.. వాటిని ఆపాలని వైఎస్సార్ సీపీ చేపట్టిన నిరసన ర్యాలీ విజయవంతంగా జరిగింది. బుధవారం పులివెందులలో విద్యార్థులు, ప్రజలు, వైఎస్సార్ సీపీ శ్రేణుల నుండి విశేష స్పందనతో ర్యాలీ జరిగింది. పులివెందుల పట్టణంలోని స్థానిక వైఎస్ రాజారెడ్డి భవన్ పాత ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నుండి ర్యాలీ ప్రారంభించారు. ముందుగా నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ పులివెందుల పాత బస్టాండు మీదుగా మెయిన్ బజార్ సెంట్రల్ బోలే వార్డు, పాత ఆర్టీసీ సర్కిల్ వరకు సాగింది. అక్కడ ఉన్న వైఎస్సార్ సర్కిల్లో వైఎస్సార్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి అంబకపల్లెరోడ్డు మీదుగా మినీ సెక్రటరీయేట్లోని ఆర్డీఓ కార్యాలయానికి చేరుకొని అక్కడ ఏఓ రవీంద్రారెడ్డి, ఎమ్మార్వో వెంకటరెడ్డిలకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రుక్మిణీ, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, నల్లపురెడ్డిపల్లె బలరాంరెడ్డి, నల్లపురెడ్డి పల్లె అజగుట్ట భాస్కర్ రెడ్డి రసూల్, కో ఆప్షన్ మెం బర్, కౌన్సిలర్లు, ఖాదర్ భార్గవి ప్రసన్న లక్ష్మి కోడి రమణ రాజశేఖర్ కార్తీక్ కలందర్ వినయ్ నాని మహేంద్ర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గోమాతల గోడు తప్పదు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలో జరిగిన సంఘటనలతో భారతదేశంలో ఉన్న ప్రజల హృదయాలు హిందుత్వ సంస్థల ప్రతినిధులు తల్లడిల్లి పోయారు. సుబ్రమణ్యం గుప్తా గోవులను గోమాంసముగా తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారని తెలుసుకొని అతని గోడౌన్లను తనిఖీ చేస్తే 189 టన్నులు గోమాంసం దొరికినది. మన భారత దేశంలో గోవులను గోమాతగా మనం పిలుస్తాము. ఒక సనాతన ధర్మంలో పుట్టిన సుబ్రహ్మణ్యంను కఠినంగా శిక్షించి ఇలాంటి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే అతనిని కఠినంగా శిక్షించాలని హిందుత్వ సంస్థల ప్రతినిధులు బెల్లం కొండ ఫణి రావు, ఉండేలా శ్రీనివాస్ రెడ్డి, బాల రంగయ్య, రాఘవరెడ్డి,కిరణ్, సుమంత్ రెడ్డి లు పేర్కొన్నారు.

# ర్యాలీకి తరలివచ్చిన వైఎస్ఆర్సిపి నాయకులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఆపాలని ఉద్దేశంతో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందులలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తొండూరు మండల వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వైస్ మధు రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీకి తొండూరు మండలం తేలూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు బి వివిఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీకి భారీగా తరలివచ్చారు. ర్యాలీలో జై జగన్ జై జై జగన్ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబు తీసుకున్న మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ తప్పుడు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కార్యకర్తలు నినాదాలు చేశారు కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ మైదుకూరులో భారీ నిరసన ర్యాలీకి బయలుదేరిన వైసిపి నాయకులు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** చంద్రబాబు వంచనపై వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో కదం తొక్కిన యువత స్వాతంత్ర్య భారతదేశంలో కనీవినీ ఎరుగని విధంగా 17 మెడికల్ కాలేజీలను సాధించి జాతికి అంకితం చేసిన నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయానికి తూట్లు పొడుస్తూ వాటిని తమ బినామీలకు కట్టబెట్టే ప్రయత్నాన్ని ఖండిస్తూ మైదుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి నేతృత్వంలో విద్యార్థులు , యువత, వైయస్ఆర్ సీపీ నాయకులు, మహిళలు రోడ్డెక్కారు. మైదుకూరు అంకాలమ్మ స్వామి గుడి నుండి ఎండివో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. ఈ ర్యాలీకి దువ్వూరు మండలం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, తదితర మండల నాయకులు అన్ని గ్రామాలలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మైదుకూరులోని ర్యాలీకి తరలి వెళ్లారు. గతంలో ప్రభుత్వ రంగ సంస్థలను తన కోటరీకి ధారాదత్తం చేసిన చంద్రబాబు ప్రస్తుతం ఆంధ్ర యువతకు ఆశాదీపమైన మెడికల్ కాలేజీలను తన స్వప్రయోజనాలకోసం తన మిత్రులకు, బినామీలకు ధారాదత్తం చేయాలని చూస్తున్నాడని నిప్పులు చెరిగారు. మెడికల్ కాలేజీలను పీపీపీ విధానం నిర్ణయానికి స్వస్తి పలికి ప్రభుత్వం నిర్మించకుంటే వైయస్ఆర్ సీపీ నేతృత్వంలో తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని రఘురామిరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి నాయకులు, మండల జోన్ అధ్యక్షులు, విద్యార్థులు, యువకులు, మహిళలు, జిల్లా మరియు నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు, వైయస్ఆర్ సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్లానుకు విరుద్ధంగా నిర్మించి నటువంటి భవనాలను బిపిఎస్ క్రమబద్ధీకరించుకోవాలి

## బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి

**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని నిర్మాణదారులు ప్లానుకు విరుద్ధంగా నిర్మించి నటువంటి భవనాలను బిపిఎస్ క్రమబద్ధీకరించుకోవాలి అని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పురపాలక పరిపాలన శాఖవారు ప్రణాళిక బద్ధంగా పట్టణాలను అభివృద్ధి చేయుటలో భాగంగా 01.01.1985 నుండి 31.08.2025 కాలం నందు అనధికారంగా మరియు అనుమతి పొందిన ప్లానుకు విరుద్ధంగా నిర్మించినటువంటి భవనాలను క్రమబద్ధీకరించు నిమ్మిత్తం జి.వో.ఎం.ఎస్.నెం. 225, తేది: 12.11.2025 జారీ చేసియున్నారుఅనికావున అనధికారంగా అనుమతి పొందిన ప్లానుకు విరుద్ధంగా నిర్మించినటువంటి భవన యజమానులు లైసెన్సేడ్ ప్లానర్స్ ద్వారా దరఖాస్తు చేసుకుని మీ యొక్క భవనాలను క్రమ బద్ధీకరించుకోగలరు లేనిచో సదరు భవనాలను సీజ్ చేయడం, కూల్చివేయడం, క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు తదుపరి ఎటువంటి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవని తెలిపారు. కావున బద్వేలు పురపాలక సంఘం పరిధిలో అనధికారంగా మరియు అనుమతి పొందిన ప్లానుకు విరుద్ధంగా నిర్మించినటువంటి భవన యజమానులు బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం - 2025 (BPS-2025) ద్వారా మీ యొక్క భవనాలను క్రమబద్ధీకరించు కోవలసినదిగా తెలపడమైనది. చివరి తేది: 12 మార్చి 2026 గడువు ఉన్నదని ఆయన తెలిపారు.

# అన్ని గ్రామాలకు టెలిఫోన్ ఇంటర్నెట్ సదుపాయం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అన్ని గ్రామాలకు సైతం నిరంతరాయ టెలిఫోన్, ఇంటర్నెట్ సదుపాయం అందేలా చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో టెలిఫోన్ ఇంటర్నెట్ ప్రొవైడర్లతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని కలసపాడు మండలం ముదిరెడ్డిపల్లి గ్రామస్తులు గ్రామానికి చెందిన శ్రీనివాసులు ఆర్మీ సర్వీసులో ఉంటూ తన సొంత ఊరిలో టెలిఫోన్ ఇంటర్నెట్ సదుపాయం లేక కమ్యూనికేషన్ వ్యవస్థకు సరిగా అందక విద్యార్థులు సాఫ్ట్వేర్ ఉద్యోగస్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయాన్ని.. గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా మంత్రి నారా లోకేష్, జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ విషయమై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి టెలిఫోన్, ఇంటర్నెట్ ప్రొవైడర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వెయ్యి మందికి పైగా మొబైల్ సర్వీసులు ఉన్న ముదిరెడ్డిపల్లె గ్రామానికి త్వరితగతిన వారంలోగా మొబైల్, ఇంటర్నెట్ కనెక్టివిటీ సదుపాయం అందించే నెట్ వర్క్ ప్రొవైడర్లు ముందుకు రావాలని కోరారు. ఆయా నెట్ వర్క్ కంపెనీల పై స్థాయి అధికారులతో మాట్లాడి యుద్ధప్రాతిపదికన ఆ గ్రామానికి మొబైల్ సర్వీసు, ఇంటర్నెట్ సదుపాయం కోసం, టవర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని మారుమూల గ్రామాల్లో సైతం టెలిఫోన్. సిగ్నల్స్ అంతరాయం లేకుండా, సాఫ్ట్ వేర్ ఉద్యోగులు, సాంకేతిక విద్యార్థులకు ఇంటర్నెట్ సమస్యలు లేకుండా.. జిల్లాలోని అన్ని గ్రామాలకు టెలిఫోన్ ఇంటర్నెట్ సదుపాయం అందేలా ఆయా నెట్ వర్క్ కంపెనీలతో మాట్లాడి చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో.. కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్, నెట్ వర్క్ ప్రొవైడర్లు రామ్ ప్రకాష్, షామీ (బీఎస్ఎన్ఎల్), వెంకటేష్ (ఎయిర్ టెల్), మణికందన్ (జియో), ముదిరెడ్డి పల్లె గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య వర్తక సంఘం,మహిళా మండలి ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవ కార్యక్రమం

## వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి, గౌరవాధ్యక్షులు కొండపల్లి దేవి



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలో వెలసి ఉన్న శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానము నందు కార్తీక మాసం పురస్కరించుకొని నాలుగవ శుక్రవారం ఆర్యవైశ్య వర్తక సంఘం ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ ఆర్యవైశ్య సోదర సోదరీమణులు తప్పక పాల్గొని కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని వారు తెలిపారు. కార్తీక మాసం నాలుగవ వారం పూర్తి కావస్తుండడంతో కార్తీక మాసంలో ఆనవాయితీ ప్రకారం నాలుగవశుక్రవారం అనగా 14-11-2025 వ తేదీ న బద్వేల్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు సాయంత్రం 06:00 గంటలకు లక్షదీపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున భక్తులందరూ లక్ష దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన లని అమ్మవారికి ఆలయ వేద పండితుల సమక్షంలోప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొనిఅమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు పొందాలని వారు తెలిపారు. గమనిక: దీపం సామాగ్రి మొత్తం కమిటీ వారే ఏర్పాటు చేయుదురు ఎటువంటిరుసుముచెల్లించనవసరం లేదు అన్నారు.

# అర్హత కలిగిన మహిళ ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మైదుకూరు మేజర్ న్యూస్ : మహాత్మాజ్యోతి బాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు), వనిపెంట నందు ఖాళీగా వున్న మహిళా తాత్కాలిక గెస్ట్ ఉపాధ్యాయ పోస్టులైన. టి.జి.టి తెలుగు, టి.జి.టి. - హిందీ, పి.జి.టి.- ఇంగ్లీష్, పి.జి.టి. - బయోలాజికల్ సైన్స్ పోస్టులకు దరఖాస్తులు కోరడమైనది. కావున పై పోస్టులకు తగిన అర్హతలు కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి. అభ్యర్థులు మైదుకూరు మండలము మరియు చుట్టుపక్కల గ్రామాలలోని వారు నేరుగా వనిపెంట గురుకుల పాఠశాల యందు దరఖాస్తు ఫారం మరియు విద్యార్హతల నకలు కాపీలను సమర్పించవలసినదిగా కోరారు. ఒకవేళ అభ్యర్థులు నేరుగా దరఖాస్తులను సమర్పించ లేనియెడల mjpapbcwrsjmd143@gmail.comకు అప్లికేషన్ మరియు విద్యార్హతల నకలు కాపీలను ఒక పిడిఎఫ్ ఫైల్ రూపములో మెయిల్ పంపవలసినదిగా కోరారు. పూర్తిచేసిన దరఖాస్తు ఫారం పంపుటకు తుది గడువు నవంబర్ 15వ తేదీ చివరి రోజుగా ప్రకటించారు. మహిళా అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టు నందు పీజీ, బీఈడీ, మరియు టెట్ తప్పనిసరిగా అర్హత పొంది ఉండవలెనని. అసంపూర్తిగా పూర్తిచేసిన అప్లికేషన్లు స్వీకరించబడవని. ఇతర వివరములు వనిపెంట స్కూల్ : 9398207776 ఫోన్ నెంబర్ను సంప్రదించవలసినదిగా కోరారు.

# హత్య కేసులో నిందితుడి అరెస్ట్




**ఖాజీపేట మేజర్‌న్యూస్:** ఖాజీపేట మండలంలోని భూమయపల్లి పంచాయతీ ముత్తులూరు పాడు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన మోపూరి యల్లయ్య (మృతుడు), నాగలారపు పెద్ద నరసింహులుతో అవహేలనగా, కించపరచేలా మాట్లాడాడు అనే కారణంగా ఈ నెల మూడవ తేదీన ఘర్షణకు దిగారు. అదే సమయంలో మద్యం మత్తులో ఉన్న పెద్ద నరసింహులు యల్లయ్య తలపై పొటుకట్టెతో దాడి చేయగా తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం చికిత్స కోసం రిమ్స్ కడపకు తరలించగా, మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే చికిత్స పొందుతూ యల్లయ్య ఈ నెల 5 వ తేదీ రాత్రి మరణించాడు. ఈ ఘటనపై ఖాజీపేట పోలీస్ స్టేషన్‌లో హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బుధవారం సాయంత్రం భూమయపల్లి క్రాస్‌రోడ్డు వద్ద నిందితుడు పెద్ద నరసింహులను అరెస్ట్ చేసి మైదుకూరు జేఎఫ్‌సీఎం కోర్టుకు తరలించినట్లు సీఐవంశీధర్ తెలిపారు.